ప్రజాశక్తి

మంగళవారం 4 జూన్ 2024

8 పేజీలు

విశాఖపట్నం అనకాపల్లి

గెలుపెవరిదో ?

◆ నేడే ఫలితం ◆ 22 రోజుల ఉత్కంఠకు తెర ◆ లెక్కింపునకు సిద్ధం

◆ విజయావకాశాలపై పార్టీల్లో సర్వత్రా ఆందోళన ◆ భారీ పోలీసు బందోబస్తు

ఎప్పుడా, ఎప్పుడా అని ఎదురుచూస్తున్న సార్వత్రిక ఎన్నికల ఫలితాల కౌంటింగ్ తేదీ జూన్ 4 వచ్చేసింది. మే 13వ తేదీన పోలింగ్ జరిగిన తేదీ నుంచి రాజకీయపార్టీలు, అన్ని తరగతుల ప్రజలు ఫలితాలు కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ఆ ఉత్కంఠకు నేటితో తెరపడనుంది. నేతల రాతలు తేలనున్నాయి.

విశాఖలో..

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

మొత్తం మీద అందరూ ఎదురు చూసే జూన్ 4వ తేదీ వచ్చేసింది. ఓట్ల లెక్కింపుతో నేతల భవిత తేలే రోజు నేడే. మే 13న జరిగిన సార్వత్రిక ఎన్నికలు... 22 రోజులుగా ప్రధాన రాజకీయ పార్టీలు, అన్ని తరగతుల ప్రజల్లోనూ నెలకొన్న ఉత్కంఠకు తెర పడబోతుంది. ప్రధాన పార్టీల నుంచి పోటీపడ్డ నేతల తల రాతలు తేలనున్నాయి. 2024 ఎన్నికలు మునుపెన్నడూ లేనంతగా 'ధన ప్రవాహం (క్యాష్ ఫ్లో)తో ఓటర్లను ప్రభావితం చేశాయనడంలో ఎలాంటి సందేహం లేదు. క్యాష్ (ధనం), కేస్ట్ (కులం), కేండిడేట్ (అభ్యర్థి) ఈ మూడింటి ప్రభావం ఆయా పార్టీల రాజకీయ మేనిఫెస్టోల కంటే ఈ ఎన్నికల్లో ప్రజలను ప్రభావితం చేశాయనడంలో ఎలాంటి సందేహం లేదు. విశాఖ జిల్లా పరిధిలో దాదాపు అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలోనూ నువ్వా - నేనా అన్నట్టుగా ప్రధాన పార్టీల అభ్యర్థుల మధ్య పోటీ జరిగింది. గెలుపు అంచనాలకు సంబంధించి ఎవరికి వారే ధీమా ప్రదర్శిస్తున్నారు. ఈ ఎన్నికల్లో అత్యధికంగా సైలెంట్ ఓటింగ్ పడింది. వీరిలో మహిళలు అధికం. వారు ఎవరికి ఓటు చేస్తే ఆ పార్టీ అభ్యర్థులదే గెలుపు అన్న ప్రచారం సాగుతోంది.

విశాఖ అసెంబ్లీ సెగ్మెంట్ల పోలింగ్ కేంద్రాల వివరాలు

సెగ్మెంట్	పోలింగ్ కేంద్రాలు	టేబుళ్లు	రౌండ్లు
విశాఖ నార్త్	272	14	20
విశాఖ వెస్ట్	220	14	16
భీమిలి	348	14	25
విశాఖ సౌత్	235	14	17
ఈస్ట్	282	14	21
గాజువాక	302	14	22
పెందుర్తి	283	14	21

ఏయూలోనే కౌంటింగ్.. భారీ ఏర్పాట్లు...

ఆంధ్రా యూనివర్శిటీలోని ఇంజినీరింగ్ కాలేజీ ప్రాంగణంలోని 6 భవనాల్లో 7 కౌంటింగ్

మిగతా 2లో..

అనకాపల్లిలో...

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల్లో నువ్వా-నేనా అన్నట్లు తలబడ్డ అభ్యర్థుల రాజకీయ భవిష్యత్తు మంగళవారం బయటపడనుంది. మూడు రోజుల క్రితం విడుదలైన ఎగ్జిట్‌పోల్స్ అంచనాలు ఎగ్జాట్‌పోల్సా, ఎగ్జిట్‌ఫాల్సా అనేది తేలనున్నాయి. ఎవరి అంచనాలు తలకిందులు కానున్నాయో, పైచేయి సాధించనున్నాయో స్పష్టంకానుంది. ఎగ్జిట్‌పోల్స్ అంచనాలు ఏ పార్టీకీ అనుకూలంగా లేకపోవడంతో ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులకు చెమటలుపడుతున్నాయి. సర్వే సంస్థల అంచనాలతో నిర్ధారణకురాలేక ఆందోళన చెందుతున్నారు. జిల్లాలోని చోడవరం, మాడుగుల, అనకాపల్లి, యలమంచిలి, పాయకరావుపేట, నర్సీపట్నం నియోజకవర్గాల్లో 54 మంది ఎమ్మెల్యే అభ్యర్థులు, అనకాపల్లి లోక్‌సభకు 15 మంది పోటీచేశారు. ఆరు నియోజకవర్గాల నుంచి వైసిపి అభ్యర్థులు పోటీచేయగా, కూటమి తరపున టిడిపి నాలుగు చోట్ల, జనసేన అభ్యర్థులు రెండు చోట్ల పోటీచేశారు. అనకాపల్లి లోక్‌సభకు వైసిపి అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు, బిజెపి అభ్యర్థి సిఎం రమేష్, ఇండియా వేదిక తరపున కాంగ్రెస్ అభ్యర్థి వేగి వెంకటేష్ పోటీ చేశారు. ఆరు నియోజకవర్గాల్లో 12,89,371 ఓట్లలో 10,81,042 ఓట్లు పోలయ్యాయి. తొలుత ఉదయం 8 గంటలకు హోం ఓటర్లు 1082, ఎన్నికల సిబ్బంది ఓట్లు 12,864, సర్వీసు ఓట్లు 1051, అత్యవసర సర్వీసు ఉద్యోగుల ఓట్లు 1468, ఇతర జిల్లాల్లో పనిచేస్తున్నవారి ఓట్లు 2,909 మొత్తం 19,374 ఓట్లను లెక్కించనున్నారు. తరువాత ఇవిఎంల ఓట్లు లెక్కించనున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన గదిలో లోక్‌సభ ఓట్లు లెక్కించనున్నారు. ఓట్ల లెక్కింపునకు అసెంబ్లీ నియోజకవర్గానికి 14 టేబుళ్ళ, లోక్‌సభకు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఆరు గదుల్లో గదిలో 14 టేబుళ్ల చొప్పున ఏర్పాటుచేశారు.

లెక్కింపు గదిలో

మిగతా 2లో..

పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపులో ఈసీ నిబంధనలు పాటించాలి

▶ వార్త మెయిన్‌లో..

6, 7న బస్సు పాస్ కౌంటర్లు పనిచేయవు

▶ వార్త 2లో..

మధ్యవర్తిత్వంతో పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం

▶ వార్త 3లో..

స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు 14న రక్తదానం చేద్దాం : సిఐటియు

▶ వార్త 4లో..

పర్స సత్యనారాయణ శతజయంతి సభలో మాట్లాడుతున్న సిహెచ్.నర్సింగరావు

కష్టజీవుల రాజ్య స్థాపనే 'పర్స' ఆశయం

సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు

▶ వార్త మెయిన్ 3లో..

ఫలితాల వెల్లడిలో జాప్యం లేకుండా జాగ్రత్త వహించాలి

ఆర్‌ఒలకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మల్లికార్జున సూచన

ప్రజాశక్తి-విశాఖపట్టణం : ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తయిన వెంటనే రౌండ్ వారీ ఫలితాలను ఎప్పటికప్పుడు వెల్లడించాలని, జాప్యం జరగకుండా చూసుకోవాలని ఆయా నియోజకవర్గాల ఆర్‌ఒలకు జిల్లా ఎన్నికల అధికారి, విశాఖ కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున సూచించారు. వెంటవెంటనే నిర్దేశిత వెబ్‌సైట్లలో అప్‌లోడ్ చేయటంతో పాటు మీడియాకు కూడా ఫలితాలను మీడియా ఫెసిలిటేషన్ సెంటర్ ద్వారా తెలియజేయాలని చెప్పారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగ్ హాలులో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ పలు అంశాలపై ఆర్‌ఒలకు దిశానిర్దేశం చేశారు.

కౌంటింగ్ ఏజెంట్లకు కనీస వసతులు కల్పించాలని, జాతీయ, ప్రాంతీయ గుర్తింపు పొందిన పార్టీల వారికి ముందు వరుసలో, రిజిస్టర్ అయ్యి గుర్తింపు పొందని పార్టీల ఏజెంట్లకు రెండో వరుసలో, స్వతంత్ర అభ్యర్థుల ఏజెంట్లకు మూడో వరుసలో కుర్చీలు వేయాలని సూచించారు. వారికి తాగునీటి వసతి కౌంటింగ్ కేంద్రం కింది భాగంలో ఏర్పాటు చేయాలన్నారు. చెల్లింపు విధానంలో ఏజెంట్లకు భోజనం సమకూర్చాలని చెప్పారు. కేంద్రంలోపలకు వచ్చే ఏజెంట్లు ఫోన్లు తీసుకురావడానికి వీలు లేదని, ఒక బాల్ పాయింట్ పెన్ను లేదా పెన్సిల్, తెల్లకాగితం తెచ్చుకోవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. ఏజెంట్లు రౌండ్ల వారీ ఫలితాలను, ఇతర వివరాలను రాసుకోవడానికి వీలుగా అభ్యర్థుల వివరాలతో కూడిన జాబితాలను ఆర్‌ఒలు అందించవచ్చని సూచించారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల అధికారి మల్లికార్జున

ఆర్‌ఒలు సంయమనం పాటించాలని, క్లిష్టమైన పరిస్థితులు ఎదురైనప్పుడు సమయస్ఫూర్తితో వ్యవహరించి తక్షణ నిర్ణయం తీసుకోవాలని చెప్పారు. డేటా ఎంట్రీ సిబ్బందిని, నివేదికల జాబితాను అందుబాటులో ఉంచుకోవాలని, ఫలితాల వివరాలను ఈసీఐ ఎన్కోర్ వెబ్ సైట్లో అప్‌లోడ్ చేయాలని, అదే విధంగా మీడియాకు కూడా నిర్దేశిత అధికారుల ద్వారా సమాచారం అందజేయాలని పేర్కొన్నారు. ఈటీపీబీఎస్ ద్వారా వచ్చిన పోస్టల్ బ్యాలెట్ ఓట్లను ఈ నెల 4వ తేదీ ఉదయం 7.59 గంటల వరకు కూడా అనుమతించవచ్చని తెలిపారు. పోస్టల్ డిపార్ట్‌మెంటుకు వచ్చిన ఆయా బ్యాలెట్లు నిర్ణీత సమయానికి కౌంటింగ్ కేంద్రాలకు వచ్చేలా ఏర్పాట్లు చేసుకోవాలని, పోలీసు శాఖ వారితో మాట్లాడి చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఎన్నికల కమిషన్

మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

ఫలితాల వెల్లడిలో జాప్యం లేకుండా జాగ్రత్త వహించాలి

నిబంధనల ప్రకారం ఉదయం 6.00 గంటలకు పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్‌లను తెరవాలని, ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్లను ఉదయం 7.30 గంటలకు తెరవాలని చెప్పారు. ఈ ప్రక్రియ అంతా అభ్యర్థులు లేదా ఏజెంట్ల సమక్షంలో జరగాలని, వీడియోగ్రఫీ చేయాలని ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, ఎంసీసీ నోడల్ అధికారి సిఎం.సాయికాంత్‌వర్మ, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి, ఏడీసీ కెఎస్. విశ్వనాథన్, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల ఆర్‌ఒలు పాల్గొన్నారు.

డయేరియా, డీహైడ్రేషన్‌కు 'ఒఆర్ఎస్'తో ఉపశమనం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : డయేరియా, డీహైడ్రేషన్‌కు 'ఒఆర్ఎస్'తో ఉపశమనం లభిస్తుందని లోటస్ చిల్డ్రన్ హాస్పిటల్ కన్సల్టెంట్ పిడియాట్రిషియన్ డాక్టర్ జిసి గోపీచంద్ తెలిపారు. సోమవారం ఒక హోటల్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, చిన్న పిల్లలలో అతిసారం వేగంగా ద్రవం, ఎలక్ట్రోలైట్‌కు దారి తీస్తుందన్నారు. ఒఆర్ఎస్ ఈ నష్టాలను పునరుద్ధరిస్తుందని తెలిపారు. 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు త్వరగా కోలుకోవడానికి సహాయపడుతుందన్నారు. ఒఆర్ఎస్ ప్రభావవంతంగా పనిచేయడమే కాకుండా సురక్షితంగా కూడా ఉందన్నారు. నీరు, ఎలక్ట్రోలైట్‌ల కచ్చితమైన సమతుల్యత అవసరం అన్నారు. ఇంట్లో తయారు చేసిన అధిక చక్కెర పానీయాలను ఉపయోగించడం వల్ల ఈ సమతుల్యత దెబ్బతింటుందని తెలిపారు. ఇది తీవ్రమైన సందర్భాల్లో మరణం, లేకుంటే తీవ్ర అనారోగ్య సమస్యలకు దారితీస్తుందని తెలిపారు. ముఖ్యంగా పిల్లలలో మరణాలకు మూడో ప్రధాన కారణం అతిసారం అన్నారు.

కిమ్స్ కడిల్స్ తల్లి, శిశు కేంద్రం ముఖ్య నియోనాటాలజిస్ట్, నియోనాటాలజీ విశాఖ విభాగాధిపతి డాక్టర్ నిఖిల్ టెన్నేటి మాట్లాడుతూ, ఉష్ణోగ్రతలు పెరిగినప్పుడు డీహైడ్రేషన్ అయినప్పుడు ఒఆర్ఎస్ శక్తిని ఇస్తుందన్నారు.

'రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే చంద్రబాబే ముఖ్యమంత్రి కావాలి'

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : అతలాకుతలమైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి కావాలని టిడిపి విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి ఆకాంక్షించారు. ఈ మేరకు 33వ వార్డు క్లస్టర్ ఇన్చార్జి, టిడిపి రాష్ట్ర బిసి గవర సామాజిక వర్గం సాధికారక సమితి సభ్యులు విల్లూరి తిరుమలదేవి, చక్రవర్తి దంపతులు ఆధ్వర్యాన సోమవారం అల్లిపురం శ్రీ వెంకటేశ్వర స్వామికి 101 టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చక్రవర్తి మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టాలని ప్రార్థిస్తూ ఆయన గోత్ర నామాలతో అభిషేకం జరిపించి 101 టెంకాయలు కొట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గందా సత్య, సింగంపల్లి మాధవి, పి.ఆదినారాయణ, పొట్నూరు మీనాక్షి, ఎల్.దుర్గ తదితరులు పాల్గొన్నారు.

గెలుపెవరిదో?

(మొదటి పేజీ తరువాయి...)

విశాఖలో...

కేంద్రాల్లో విశాఖ జిల్లాకు చెందిన విశాఖ తూర్పు, పశ్చిమం, దక్షిణం, ఉత్తరం, భీమిలి, గాజువాక అసెంబ్లీ సెగ్మెంట్లకు చెందిన ఓట్ల లెక్కింపు జరుగనుంది. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, డిఆర్ఓ మోహన్‌కుమార్, పోలీస్ కమిషనర్ ఎ.రవిశంకర్ దగ్గరుండి ఏర్పాట్లను పరిశీలించి సాంకేతికంగా ఎలాంటి సమస్యా రాకుండా చర్యలు తీసుకున్నారు. పోలింగ్ సిబ్బంది ఉదయం 6 గంటలకే విశాఖ జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్ కేంద్రాల వద్దకు చేరుకోవాలని 8గంటలకు పోస్టల్ బ్యాలెట్ నుంచి కౌంటింగ్ ప్రారంభం కానుందని వెల్లడించారు. 1045 మంది పోలింగ్ సిబ్బందిని జిల్లా యంత్రాంగం కౌంటింగ్‌కు సిద్ధం చేసింది.

నాలుగో తేదీ కోసమే ఎదురుచూపులు...

పోటీలో ఉన్న ప్రధాన రాజకీయ పార్టీలైన వైసిపి, తెలుగుదేశం, బిజెపి, జనసేన, కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ తదితర పార్టీలతో సహా అనేక రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, యువకులు, మహిళలు, విద్యార్థులు ఇలా అన్ని తరగతుల ప్రజానీకం ఆసక్తిగా జూన్ 4వ తేదీ కోసం నిరీక్షిస్తున్నారు. ఏ పార్టీకి ఎన్ని సీట్లు రాబోతున్నాయి. ఏ అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఎవరిది పైచేయి కాబోతుంది? రాష్ట్రంలో అధికారాన్ని వైసిపి నిలబెట్టుకుంటుందా? కూటమికి దక్కుతుందా? అనే ఊహాగానాలు విపరీతంగా ఈ కాలంలో సాగాయి. బెట్టింగులు కూడా జరిగాయి. పలానా అభ్యర్థి అక్కడ గెలుస్తాడని, రాష్ట్రంలో ఈ పార్టీ రాబోతుందంటూ ఈ పందేలు కాశారు.

జిల్లా పోలింగ్ శాతం 71.11

విశాఖ పార్లమెంట్ పరిధి భీమిలి, విశాఖ తూర్పు, పశ్చిమం, దక్షిణం, ఉత్తరం, గాజువాక, ఎస్‌కోట పరిధిలో 71.11శాతం పోలింగ్ మే 13న నమోదైంది. దీంట్లో అత్యధికంగా విజయనగరం జిల్లా ఎస్.కోటలో 85.45శాతం ఓటింగ్ జరిగింది. అత్యల్పంగా విశాఖ సౌత్‌లో 63.42శాతం జరిగింది. ఎస్‌కోట తర్వాత భీమిలిలో 75.96శాతం ఓటింగ్ అధికంగా జరిగింది. మొత్తంగా విశాఖ పార్లమెంట్ పరిధిలో 13లక్షల 70వేలా 484 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

అనకాపల్లిలో

రిటర్నింగ్ అధికారి టేబుల్ దగ్గర ప్రత్యేకంగా నియమించిన అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి పర్యవేక్షణలో ఆ నియోజకవర్గ పోస్టల్ బ్యాలెట్, సర్వీసు ఓటర్లు, ఇతర జిల్లాల్లో పనిచేస్తున్న ఓట్లను అసెంబ్లీ, లోక్‌సభకు వేర్వేరుగా లెక్కిస్తారు. ఓట్ల లెక్కింపులో 1500 మంది సిబ్బంది హాజరుకానున్నారు. ప్రతి రౌండ్ లెక్కింపునకూ సగటున అరగంట పడుతుంది. చోడవరం నియోజకవర్గంలో 243 పోలింగ్ కేంద్రాల లెక్కింపు 17 రౌండ్లు పూర్తిగానూ, చివరి రౌండ్‌లో ఐదు పోలింగ్ కేంద్రాల ఓట్లు లెక్కించనున్నారు. ఎటువంటి అభ్యంతరాలు, అవాంతరాలు, సాంకేతిక సమస్యలు తలెత్తకపోతే మధ్యాహ్నం మూడు గంటలకు లెక్కింపు ప్రక్రియ పూర్తికానుంది. పోస్టల్ బ్యాలెట్, ఓట్ల లెక్కింపుపై సిబ్బందికి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రవి పట్టాన్‌శెట్టి సూచనలు చేశారు. తొలుత తక్కువ పోలింగ్ కేంద్రాలు కల్గిన మాడుగుల నియోజకవర్గం ఫలితం రానుంది. చివరిగా 292 పోలింగ్ కేంద్రాలున్న పాయకరావుపేట ఫలితం రానుంది.

లెక్కింపు కేంద్రం వద్ద శాంతిభద్రతల సమస్య రాకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశారు. ఫలితాలు తరువాత అల్లర్లు జరగకుండా ఎస్‌పి కెవి మురళీకృష్ణ పోలీసు యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. జిల్లాలోని 104 సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీసు పికెట్, పెట్రోలింగ్ పార్టీలు ఏర్పాటుచేశారు. ప్రతీ పోలీసు స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ పార్టీలు, క్యూఆర్‌టిలను, స్పెషల్ పార్టీ టీమ్‌లు సిద్ధంచేశారు. ప్రధాన పార్టీల కార్యాలయాలు, పార్టీ అభ్యర్థుల ఇళ్ల వద్ద పోలీసు భద్రత ఏర్పాటుచేశారు.

పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపులో ఈసీ నిబంధనలు పాటించాలి

విశాఖ జిల్లా కలెక్టర్ మల్లికార్జున

ప్రజాశక్తి-ఎంవిపి కాలనీ : పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల లెక్కింపులో ఎన్నికల సంఘం పేర్కొన్న నిబంధనలు, ప్రత్యేక ఉత్తర్వుల ద్వారా ఇచ్చిన ఆదేశాలను పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, విశాఖ కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున స్పష్టం చేశారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా లెక్కింపు ప్రక్రియ సజావుగా నిర్వహించేలా అధికారులు, సిబ్బంది పూర్తిగా సన్నద్ధం కావాలని, ఆత్మవిశ్వాసంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. పార్లమెంటు స్థానానికి పోలైన పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపునకు కేటాయించిన అధికారులకు, సిబ్బందికి ఏయూ ఇంజనీరింగ్ కళాశాల పరిధిలోని ఈఈఈ బ్లాక్‌లో ఏర్పాటుచేసిన లెక్కింపు కేంద్రంలో సోమవారం ప్రత్యక్ష శిక్షణ శిబిరం నిర్వహించారు. బ్యాలెట్ ఓట్లను విభజించుట, లెక్కించుట, నివేదికలు తయారుచేయుట తదితర అంశాలపై పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి, ఏడీసీ కెఎస్.విశ్వనాథన్, జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్ అవగాహన కల్పించారు. వాలిడ్, ఇన్వాలిడ్ ఓట్లను విభజించిన తర్వాత అనుసరించే పద్ధతులు, విధివిధానాలను వివరించారు. ఈటీపీబీఎస్ ఓట్ల లెక్కింపులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. పార్లమెంటు నియోజకవర్గ కౌంటింగ్ పరిశీలకులు, పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవి శంకర్‌తో కలిసి శిక్షణ శిబిరాన్ని సందర్శించిన కలెక్టర్ పలు అంశాలపై లెక్కింపు విధుల్లో భాగస్వామ్యమయ్యే అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.

కూటమి గెలుపుతో ప్రజల కష్టాలు తీరుతాయి : గంటా

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ఐదేళ్లపాటు జగన్ పాలనలో ప్రజలు అనుభవించిన కష్టాలు కూటమి విజయంతో తీరనున్నాయని మాజీ మంత్రి, టిడిపి, జనసేన, బిజెపి కూటమి భీమిలి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు అన్నారు. బురుజుపేటలోని శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారిని సోమవారం దర్శించుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. విశాఖ పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు పార్లమెంట్ స్థానాన్ని కూటమి కైవసం చేసుకుని క్లీన్ స్వీప్ చేయబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఎగ్జిట్ పోల్ సర్వేలన్నీ ఏకపక్షంగా కూటమిదే విజయం అని చెప్పాయని గుర్తు చేశారు. వైసిపి ప్రభుత్వంపై కసి ఓటర్లలో స్పష్టంగా కనిపించిందన్నారు. నమోదైన పోలింగ్ శాతం ప్రజల నాడికి సంకేతమన్నారు. ఎగ్జిట్ పోల్స్ ఫలితాల్ని మించి కూటమి ఘన విజయం సాధించబోతోందని, చంద్రబాబు నాయకత్వంలో ఈ రాష్ట్రానికి మళ్లీ పునర్వైభవం రానుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంటా తనయుడు రవితేజ, సీతంరాజు సుధాకర్, కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు తదితరులు ఉన్నారు.

6, 7న బస్సు పాస్ కౌంటర్లు పని చేయవు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : బస్సు పాస్ అప్లికేషన్ ఆధునీకరిస్తున్న కారణంగా ఆ కౌంటర్లు గురు, శుక్రవారాలు పనిచేయవని జిల్లా ప్రజా రవాణాధికారి ఎ.అప్పలరాజు తెలిపారు. ఈ నెల 8వ తేదీ నుంచి బస్సు పాస్ చేయించుకునే వారు కొత్తగా ఐడి కార్డు చేయించుకోవాల్సి ఉంటుందని తెలిపారు. బస్సు పాస్ వినియోగదారులు గమనించాలని కోరారు. శనివారం నుంచి కౌంటర్లు పని చేస్తాయని తెలిపారు.

IN THE HON'BLE COURT OF THE VI ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM O.S.38/2024

Between:
Amit Sri Ram Gunnam,
Rep. by his GPA Holder
Sri Gunnam Jagga Rao ...Plaintiff
And
Smt. Pothina Venkata Lakshmi
& 4 others ... Defendants

SUMMONS

To,
Defendant No.2:
M/s. R.K. Constructions,
Rep. by its Managing Partner:
Sri Yerramsetty Sivarama Krishna,
S/o. Subba Rao, aged 52 years,
Office at D.No.50-83-17,
Madhuranagar,
Visakhapatnam-530016.

Please take notice that the above suit is filed for preliminary decree directing the defendants to pay for an amount of Rs.42,94,282/- and the same stands posted to **18-06-2024** for your appearance either in person or through an Advocate at **10:30 A.M.** failing which the matter will be heard and decided ex-parte in your absence by the Hon'ble Court.

(By Order of the Hon'ble Court)
S. ARUN DEV,
K. RAJA GOPALA RAO,
Advocates
Nethaji Street, Behind Hotel Taj,
Maharanipeta, Visakhapatnam

IN THE COURT OF THE XXI JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD O.S. No. 2997 of 2023

Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr. Manager(Law)&Authorized Officer, ...Plaintiff

And

Sri.V.Jaya Rama Raju, ...Defendant
To
Sri.V.Jaya Rama Raju, S/o.V.Hari Hara Raju, Aged about 52 Years, Occ: Business, R/o. No.201, Redge Wood Jasti Square, RK Beach Road, Pandurangapuram, Vishakhapatnam, A.P-530003..

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs.2,33,194-67ps towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 10-07-2024. In case of your failure to attend before the Court on 10-07-2024 at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju & Associate Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Rana Aprts, Opp: R.S.Brothers, Chandanagar, Gangaram Village, HYDERABAD-50.

మహారాజశ్రీ భీమునిపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.No.8/2023 in O.S. 15/2020

బిట్వీన్:
కొయ్య రాము వెంకటరమణ . . . D.Hr
అండ్:
కొల్లి వెంకట మాధవి . . . J.Dr.

వేలం ప్రకటన

పై నెంబరు పిటిషనలో డిక్రీ బాకీ మరియ వడ్డీ ఖర్చులు రాబట్టు నిమిత్తం పై జడ్జిమెంట డెటారు యొక్క ఈక్రింది షెడ్యూలు ఆస్థిని తేది: **24-06-2024 ఉదయం గం. 10-30 నుండి సా॥ గం. 5.00** మధ్య సమయములో వేలం వేయుటకు పై శ్రీకోర్టు వారు ఉత్తర్వులు జారీ చేసివున్నారు. కావున వేలంపాటలో పాల్గొనదలచిన ఆసక్తి గల వారు పై తేదీన శ్రీకోర్టు వారి ఎదుట **ఉ॥ గం. 10-30 ని॥లకు** హాజరుకావలెయును. ఇందుమూలంగా యావన్మందికీ తెలియజేయడమైనది.

స్థిరాస్థి వివరం

With in Limits of Visakhapatnam District Bheemunipatnam Mandal, Chittivalasa, House No. 5-60-3/60-254, Block No.60 Extent 74.5 Sq.Yards Madhura Kothapeta Village Ward No.5 S.No.6/13 bounded as follows
North: Jointwall between this Property & Subba Rajyalaxmi
South : 2feet wide CC Road
East: Slabbed House of Chilla Appalareddy
West: Jointwall between this Property & Property of Poosarla Venkata Hari.
Half (50%) share of J.Dr Undivided Unspecified Property in the above schedule property
D.Hr Value of Rs. 15,00,000/-
Amin Value of Rs. 35,00,000/-

MKS ASSOCIATES
M.S.VENKATESH
M.K.SRINIVAS, M.KAUSHIK
Advocate, Visakhapatnam.
Cell : 9866668494

భీమునిపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి భీమునిపట్నం కోర్టు భీమునిపట్నం
E.P.No.53/2023 in O.S. 174/2021

Between:
Dasari Sridhar . . . డిక్రీహోల్డర్/వాది
And:
Smt. Patnal Padmavathi
. . . జడ్జిమెంటు డెటార్

వేలం ప్రకటన

పై నెంబరు దావాలో అమలు పిటిషన్ అమలు మొత్తం సొమ్ము రూ. 6,46,081.00లు (ఆరు లక్షల నలభైఆరువేల ఎనిబది ఒక్క రూపాయి మాత్రమే) ఇందలి JDR నుండి రాబట్టుటకు, JDRకు సంపూర్ణ హక్కు అనుభవములోయున్న క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని శ్రీకోర్టు వారు **తే: 20-06-2024న ఉదయం గం. 10-30** ని॥లకు వేలం వేయుటకు నిర్ణయించినారు. కావున సదరు వేలంలో పాల్గొనదలచిన వారు పైన వివరించిన తేది, సమయంలో పై శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై సదరు కోర్టు వారు వేసిన నిబంధనలు ప్రకారము వేలంలో పాల్గొనగలరు.

వేలం ఆస్తి షెడ్యూలు

విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం సబురి, తాలూకా గ్రేటర్ విశాఖ నగర పాలక సంస్థ ఏరియాలో చేరిన భీమునిపట్నం గ్రామము తాలుకా, సర్వేనెం. 1095, బ్లాకు నెం.13, వార్డు నెం. 22, యూత్‌వీధితో గల 376 చ॥గ॥లు లేక 314.384 చ॥మీ॥లు స్థలయు అందలి డో.నెం. 14-13-36రు, అసెస్‌మెంటు నెం. 1089001136రు, కరెంటు మీటరు నెం. 00396రు కలిగిన మొత్తం ఆస్థిలో పడమర బాగం 242.68 చ॥గ॥లు లేక 202.900 చ॥మీ॥లు స్థలం అందరి 200 చ॥అ॥లు రేకుల యింటికిహద్దులు
తూర్పు: డిఫెండెంటు డాబా యిల్లు
దక్షిణం : రోడ్డు
పడమర : రోడ్డు
ఉత్తరం : యితరుల తాలూకు స్థలం
DHR విలువ : రూ. 20,00,000/-
కోర్టు అమీను విలువ : రూ. 50,00,000/-
JDR విలువ : యివ్వలేదు.

తట్టికోట శ్రీనివాసరావు
న్యాయవాది, భీమునిపట్నం.
సెల్: 98661 43440, 89856 47440

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM. E.P. NO. 40/2023 IN DISPUTE NO. 494/2017

Between:
M/s. Margadarsi Chit Fund Private Limited, Miyapur Branch, Rangareddy Dist, Telangana State. Rep. by its Manager, K.Sridhar .. DECREEHOLDER
And:
M/s. Disha Interiors and 5 Others
. . . JUDGEMENT DEBTORS.

PROCLAMATION OF SALE

Notice is hereby given that by an order of the Court named above the property of 3rd JDR (i.e. K.MURALI KRISHNA, S/o. K.RAMULU) mentioned in the schedule here under has been ordered to be sold by public auction in satisfaction of the claim of the decreeholder mentioned in the above E.P for sum of Rs.15,58,649/- (excluding publication charges and battas) up to the date of sale in the aforesaid dispute against the Judgement Debtor mentioned above.

Public are hereby informed that the sale will be by public auction and the same will be held between **10-30 A.M. to 05.00 P.M. on 20-06-2024** at public court i.e. PRINCIPAL JUNIOR CIVIL JUDGE 'S COURT, BHEEMUNIPATNAM. At the sale the public are generally invited to bid either personally or by duly authorised agent subject to terms and conditions to sale which may be had from the counsel for the decree holder whose address particulars are furnished hereunder:

SCHEDULE OF PROPERTY
THE IMMOVABLE PROPERTY OF JDR 3:
All that piece & parcel of site admeasuring 54.65 Sq.yards or 45.69 Sq.Mtrs. being undivided and unspecified share out of 812 Sq.yards or 677.208 Sq.Mtrs together with a flat constructed upto slab level bearing Flat No. 403 measuring 1370 Sft. (including common areas and balconies) in the third floor and car parking measuring 100 Sft. in the stilt of "SIMHAGIRI ENCLAVE" in Plot No.13 of Sirugudi Nagar layout, covered by Patta No.278, Survey No.51. of Yendada Village, with the limits of Greater Visakhapatnam Municipal Corporation, in the registration sub district of Madhurawada, Visakhapatnam and bounded as follows:-
BOUNDARIES OF FLAT NO.403 IN 3rd FLOOR:-
NORTH: SET BACK OPEN SPACE,
SOUTH: STAIRCASE, OPEN SPACE AFTER THAT FLAT NO.402,
EAST: SET BACK OPEN SPACE,
WEST: SET BACK OPEN SPACE.
DHR VALUE :
FA'S VALUE :- Rs.25,00,000/-
JDR VALUE : Not furnished as the Jdr did not furnish the same.

PPS ASSOCIATES,
P MURALI GOPAL, Y SUJATHA, J.V.PREMA SAI, ADVOCATES,
D.NO.49-19-20, LALITHANAGAR, VISAKHAPATNAM 550 016.
Cell: 98483 20248. 97018 62649, 98486 95558.

ముంచేసిన మూఢం.!

బంటుపల్లి వారి కల్లాలలో మల్లెపూల తోట సస్యరక్షణ చర్యల్లో రైతు

- పూల వ్యాపారంపై గణనీయమైన ప్రభావం
- ధర, దిగుబడులు లేక పూల రైతుల దిగాలు
- కనీస కొనుగోళ్లు లేక కన్నీరు పెడుతున్న వైనం
- దళారుల దోపిడీతో రైతన్నల లబోదిబో...
- ప్రభుత్వపరంగా ఆదుకోవాలని వేడుకోలు

ప్రజాశక్తి- ఆనందపురం : పూలసాగుకు ఆనందపురం ప్రాంతం ఎంతో ప్రసిద్ధి. ఇక్కడున్న పూలమార్కెట్‌లో ఏడాది పొడుగునా వివిధ రకాలైన పూలు, సరసమైన ధరల్లో ఎపుడూ అందుబాటులో ఉంటాయి. ఇక వేసవి సీజన్‌లో పెళ్లిళ్ల, శుభకార్యాలతో పూల వ్యాపారం జోరుగా సాగి, అటు రైతులకు, ఇటు వ్యాపారులకు లాభాల పంట పండుతుందనడంలో అతిశయోక్తి లేదు. కానీ ఈ ఏడాది అందుకు పూర్తిగా భిన్నమైన పరిస్థితులున్నాయని పూలరైతులు, వ్యాపారులు ఆవేదన చెందుతున్నారు. మూడు నెలలపాటు మూఢం ఉండడంతో పెళ్లిళ్ల, గృహప్రవేశాలు, వ్యాపారాల ప్రారంభోత్సవాలు, ఇతర శుభకార్యాలు పూర్తిగా నిలిచిపోయాయి. దీని ప్రభావం పూల అమ్మకాలపై పడిందని రైతులు, వ్యాపారులు అంటున్నారు. అమ్మకాలు లేకపోవడంతో పండిన పూలకు గిట్టుబాటు ధర లేక రైతులు, అటు వ్యాపారులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందని ఆవేదన చెందుతున్నారు.

పూలకు ఎంతో ప్రసిద్ధి చెందిన ఆనందపురం మార్కెట్‌లో సీజన్‌లో కోట్లలో పూల వ్యాపారం సాగుతోంది. వివిధ ప్రాంతాల నుంచి గులాబీలు, మల్లెలు, విరజాజులు, కనకాంబరాలు, బంతిపూల కోసం ఇక్కడకు వస్తుంటారు. డిమాండ్ ఉన్న సీజన్‌లో కొన్ని రకాల పూలు కిలో రూ.వెయ్యి నుంచి రూ.1500 వరకు అమ్మే సందర్భాలుండగా, ఇపుడు వాటిని రూ.100కు కిలో ఇద్దామన్నా కొనే దిక్కు లేదని రైతులు, వ్యాపారులు వాపోతున్నారు. వేసవి, శుభకార్యాల సీజన్ మూడు నెలల్లో పూలరైతులు, వ్యాపారులు, కొనుగోలుదారులతో కిటకిటలాడుతూ కనిపించే ఆనందపురం మార్కెట్ ఇపుడు వెలవెలబోతోంది. దీంతో పూలు సాగు చేసిన రైతులు కొనే దిక్కు లేక వాటిని ఏం చేసుకోవాలో తెలియక తలలు పట్టుకున్నారు. పూలసాగుకు అయ్యే పెట్టుబడులు, ఇతరత్రా ఖర్చులు ఏమాత్రం తగ్గలేదని, అయితే పండిన పూలను కొనేవాళ్లు లేక, గిట్టుబాటు ధర రాక తీవ్రంగా నష్టపోతున్నామని వారంత ఆవేదన చెందుతున్నారు. సీజన్‌లో అమ్మకాలు లేక నష్టాలు వస్తే,దాని ప్రభావం ఏడాదంతా ఉంటుందని, ఈ ఏడాది నెట్టుకు రావాలోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పెట్టుబడులు రావడం గగనమే

ఈ ఏడాది సీజన్‌లో పూల అమ్మకాలు పరిస్థితిని చూస్తుంటే, పెట్టుబడులైనా వచ్చే పరిస్థితి కనిపించడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. పూలసాగుకు ఎరువులు, పురుగుమందులు, ఇతరత్రా వేలల్లో మదుపులు పెట్టి పండిస్తున్నామని, దీనికోసం వడ్డీలకు అప్పులు చేసి పూలను సాగుచేస్తున్నామని రైతులు అంటున్నారు. ఈ ఏడాది పూలకు కొత్తరకం తెగుళ్లు సోకి పంటకు తీవ్ర నష్టం జరిగిందని, సస్యరక్షణకు భారీగా ఖర్చుపెట్టి, పురుగుమందులు పిచికారీ చేసినా ఆశించిన దిగుబడులు రాలేదని అంటున్నారు. దీనికి తోడు పూలకు డిమాండ్, ధర లేకపోవడంతో రైతులు నష్టాలతో కుదేలయ్యే పరిస్థితి ఉందని వాపోతున్నారు. కొంత పండిన పంటను మార్కెట్‌లో దళారుల పరమై తమ శ్రమకు, కాయకష్టాన్ని లాగేసుకుంటున్నారని వాపోతున్నారు.

పూల రైతులను ఆదుకోవాలి

దిగుబడులు, ధర, అమ్మకాలు లేక నష్టాల ఊబిలో కూరుకుపోయిన పూలరైతులకు ప్రభుత్వం చేయూతనిచ్చి ఆదుకోవాలని వారు కోరుతున్నారు. పూలరైతులకు ఎరువులు, పురుగుమందులు రాయితీపై అందజేయాలని, ఉపాధి హామీ పథకం ద్వారా పూలసాగు రైతులకు సాగు సాయంగా కూలీలను అందించాలని, సాగుకు అవసరమైన పనిముట్లు, స్ప్రేయింగ్ యంత్రాలు సబ్సిడీపై ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా ఎంతో ప్రసిద్ధి చెందిన ఆనందపురం పూలమార్కెట్‌లో రైతులను నిలువుదోపిడి చేస్తున్న దళారీ వ్యవస్థపై ప్రత్యేక నిఘా పెట్టి పూర్తిగా నిర్మూలించాలని కోరారు. ప్రభుత్వం ఆదుకోకుంటే, భవిష్యత్‌లో ఆనందపురం పూలమార్కెట్ కళావిహీనం కాక తప్పదని ఆవేదన చెందుతున్నారు.

నిబంధనలు అతిక్రమించొద్దు : సిఐ

ప్రజాశక్తి- పద్మనాభం : సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో గ్రామాల్లో అమల్లో ఉన్న ఎన్నికల కోడ్, ఇతర ఆంక్షలకు అతిక్రమించొద్దని స్థానిక సిఐ సిహెచ్.శ్రీధర్ సూచించారు. ఈ నెల 6వ తేదీవరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని, దీనికి అనుబంధంగా కౌంటింగ్ రోజున పోలీస్‌యాక్ట్ 30, సిఆర్‌పిసి 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఇద్దరు కంటే ఎక్కువమంది గుమిగూడి ఉండరాదని, ఫలితాలు వెల్లడి తర్వాత విజయోత్సవ సంబరాలు, ఊరేగింపులు, ర్యాలీలు, బాణసంచా పేల్చడం నిషేధమన్నారు. గెలిచామన్న ఆనందంలో ఎవరైనా హద్దుమీరి ప్రవర్తించినా, రెచ్చగొట్టేలా వ్యవహరించినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అటువంటి వారిపై రౌడీషీట్ తెరుస్తామన్నారు. అన్ని పార్టీల రాజకీయ నేతలు సంయమనంతో వ్యవహరించాలని, ప్రశాంతతకు మారుపేరని పద్మనాభానికి ఉన్న మంచిపేరును చెడగొట్టవద్దని హితవు పలికారు. మూడురోజుల పాటు మద్యం అమ్మకాలపై నిషేధం ఉన్నందున ఎవరైనా తాగిన మత్తులో గొడవ చేస్తే కేసు నమోదు చేస్తామన్నారు.

ఆనందపురం : సార్వత్రిక ఎన్నికలు కౌంటింగ్ నేపథ్యంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని సిఐ తిరుపతిరావు తెలిపారు. గుంపులుగా తిరగడం, కొట్లాటలు, గొడవలకు పాల్పడిన వారిపై కఠినచర్యలు తప్పవన్నారు. చట్టాన్ని అతిక్రమిస్తే రౌడీ షీట్ నమోదు చేస్తామన్నారు. విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదన్నారు. ప్రజలందరూ సహకరించి, కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు పోలీసులకు సహకరించాలని కోరారు.

అన్నసమారాధన

ప్రజాశక్తి -పద్మనాభం : మండల కేంద్రమైన పద్మనాభం జంక్షన్‌లోని పార్వతమ్మ షిరిడి సాయినాథ్ ఆలయ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు మకర అప్పలనాయుడు ఆధ్వర్యంలో మూడు రోజులుగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. సోమవారం ఐదు వేలమందికి భక్తులకు భారీ అన్నసమారాధన నిర్వహించారు.

మధ్యవర్తిత్వంతో పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం

ప్రజాశక్తి- విశాఖ లీగల్ : న్యాయస్థానాలలో పెండింగ్ ఉన్న 70నుంచి 90శాతం వరకు కేసులను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవచ్చని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, అధ్యక్షులు, ఆలపాటి గిరిధర్ అన్నారు. సుప్రీంకోర్టుకు చెందిన మీడియేషన్ కన్సిలియేషన్ ప్రాజెక్ట్ కమిటీ, (ఎంసిపిసి), ఆంధ్ర ప్రదేశ్ న్యాయసేవాధికార సంస్థ, సూచనలతో శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన 29 మంది న్యాయవాదులకు ఐదు రోజులు శిక్షణను సోమవారం ప్రారంభించారు. నూతన జిల్లా కోర్టు ప్రాంగణం కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన శిక్షణలో ఎంసిపిసి జాతీయ శిక్షకులు, ఢిల్లీ ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి నిషా సక్సేనా, ఢిల్లీ జ్యూడిషియల్ అకాడమీ డైరెక్ట డాక్టర్ అదితి అగర్వాల్ మాట్లాడుతూ, మధ్యవర్తిత్వ మెళకువలు న్యాయమూర్తులు తెలుసుకొని, కేసులకు అన్వయించి కక్షిదారులకు సత్వర న్యాయం అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఏడవ అదనపు సివిల్ (సీనియర్ డివిజన్) న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఇన్‌చార్జి కార్యదర్శి ఎ.రాధాకృష్ణమూర్తి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి గిరిధర్

కౌంటింగ్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలి

మాట్లాడుతున్న వైవి .సుబ్బారెడి

ప్రజాశక్తి- సీతమ్మధార: ఉత్తరాంధ్ర జిల్లాల వైసిపి కౌంటింగ్ ఏజెంట్లతో రాజ్యసభ సభ్యులు, ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వై.వి సుబ్బారెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. బాలయ్య శాస్త్రి లేఔట్ లోని ఉత్తర నియోజకవర్గ వైసిపి కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియలో ప్రతి ఏజెంటు అభ్యర్థిని డిక్లర్ చేసేంత వరకు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓటు పొరపాటున వేరే వాళ్ళ దగ్గరికి వెళ్లిన తక్షణమే రాతపూర్వకంగా ఆర్ఒకు లెటర్ ఇవ్వాలని సూచించారు. ఉదయం 6 గంటలకు అంతా పోలింగ్ కేంద్రాల వద్దకు వెళ్లాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.. ఎగ్జిట్ పోల్స్ సర్వేలు విషయంలో ఎప్పుడూ లోకల్‌గా ఉండే సర్వేలో చూసుకోవాలని అన్నారు. మెజార్టీ ప్రజలువైసిపికి ఓటేశారని,జగన్మోహన్ రెడ్డి రెండవసారి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమన్నారు. కార్యక్రమంలో ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి కెకె రాజు, వైసిపి జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, ఎస్ఆర్ షాపింగ్ మాల్ అధినేత గోపీనాథ్‌రెడ్డి, సత్తి నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు

నేరాలు ఘోరాలు

ఉరేసుకుని మహిళ ఆత్మహత్య

గంగాభవాని (ఫైల్‌ఫొటో)

ప్రజాశక్తి -మధురవాడ : అనారోగ్య కారణాలతో సోమవారం మహిళ ఆత్మహత్యకు పాల్పడినట్లు పిఎం పాలెం సిఐ వై.రామకృష్ణ తెలిపారు. వివరాలివి. జివిఎంసి ఏడవ వార్డు మిథిలాపురి వుడాకాలనీకి చెందిన ఎస్ గంగాభవాని(54) కొంతకాలంగా వెన్నునొప్పితో బాధపడుతోంది. వైద్యం చేయించినా నయం కావడంతో తీవ్ర మనోవేదనకు గురవుతోంది. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్ళిపోయిన ఆమె ఆచూకీ కోసం . కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతికినా ఫలితం లేకపోయింది. దాంతో పోలీసులు సమాచారం అందించారు. సాయంత్రం వాంబే కాలనీకి వెళ్లే దారిలో చెట్టుకు ఊరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించి, పోలీసులకు స్థానికులు సమాచారం అందించారు. మృతురాలి కుమారుడు రామాంజనేయ రెడ్డి ఫిర్యాదు మేరకు హెచ్‌సి దుర్గారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రామకృష్ణ తెలిపారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

బుత్తల రాజు (ఫైల్‌ఫొటో)

ప్రజాశక్తి -ఆనందపురం : మండలంలోని గొట్టిపల్లి గ్రామపంచాయతీకి చెందిన గీత కార్మిక నాయకుడు, బిజెపి విశాఖ జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి బుత్తల రాజు(34) సోమవారం ఉదయం గుండెపోటుతో మరణించారు. రాజుకు భార్య కుమారి, పిల్లలు దేవేంద్ర ,రాజేంద్ర తల్లిదండ్రులు అప్పల నరసింహులు అంకియ్యమ్మ ఉన్నారు. మృతుడు రాజు చిన్నతనం నుండి సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేశాడు. చిన్న వయసులోనే రాజు అకాల మరణంపై కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. పలు పార్టీల నాయకులు, గ్రామస్తులు రాజు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.

రూ.60వేలు విలువైన మద్యం సీజ్

- నిందితుడి అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు

పోలీసులు స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలు

ప్రజాశక్తి -మధురవాడ : అనధికారంగా మద్యం కలిగి ఉన్న వ్యక్తిని పిఎం పాలెం పోలీసులు అరెస్ట్‌చేసి రిమాండ్ కు తరలించారు. సిఐ రామకృష్ణ తెలిపిన వివరాలివి. కొమ్మాది బి 2 కాలనీకి చెందిన బి.ప్రసాద్ అనే వ్యక్తి ఇంట్లో రూ. 60 వేలు విలువ చేసే వివిధ రకాల మద్యం సీసాలు ఉన్నాయన్న సమాచారంతో టాస్క్‌ఫోర్స్, పిఎం పాలెం పోలీసులు ఉమ్మడిగా దాడి చేసి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

ఆలయ దశమ వార్షికోత్సవం

ప్రజాశక్తి- సీతమ్మధార : జివిఎంసి 55వ వార్డు యల్లబిల్లి వీధిలో గౌరీ సేవా సంఘం ఆలయం దశమ వార్షోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మధ్యాహ్నం మూడు వేలమందికి అన్నసమారాధన జరిగింది.జివిఎంసి డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో గౌరీ పరమేశ్వర ఆలయ సంఘం అధ్యక్షులు యర్రబిల్లి నూకరాజు, వీరబాబు, లక్ష్మి కుమార్, యర్రబిల్లి ప్రశాంతి, సంఘ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

అంతర జిల్లా ఫుట్‌బాల్ పోటీలకు
విశాఖ జోన్ జట్టు ఎంపిక

అంతర జిల్లా ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైన విశాఖ జోన్ జట్టు

ప్రజాశక్తి -తగరపువలస : విజయవాడలో ఈ నెల 6,7,8 తేదీల్లో జరగనున్న అంతర్ జిల్లా ఫుట్‌బాల్ టోర్నమెంట్ పోటీలకు విశాఖ జోన్ జట్టును ఎంపిక చేసినట్లు ఫుట్‌బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి అక్కరమాని చినబాబు తెలిపారు. కొమ్మాదిలో అనకాపల్లి, విశాఖ జోన్ ఫుట్‌బాల్ జట్ల మధ్య ఎంపిక పోటీలు సోమ వారం జరిగాయి. ఈ పోటీల్లో విన్నర్‌గా విశాఖ జోన్ జట్టు నిలిచిందని చినబాబు తెలిపారు. కార్యక్రమంలో కోచ్ శేషు మోహన్, జోన్ ఇంఛార్జి రామకృష్ణ పాల్గొన్నారు

జోరుగా బెట్టింగులు

ప్రజాశక్తి -ములగాడ: అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై పారిశ్రామిక ప్రాంతంలో వివిధ పార్టీల నాయకులు, అభిమానులు జోరుగా బెట్టింగులు సాగుతున్నాయి. ఎగ్జిట్ పోల్స్ స్పష్టత లేని నేపథ్యంలో తమకు అనుకూలంగా ఉన్న సర్వేల ఫలితాలను విశ్వసిస్తూ, వైసిపి, కూటమి పార్టీల శ్రేణులు బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారు. రూ.పదివేలు మొదలుకుని, రూ.లక్షల వరకు పందేలు వేస్తున్నారు. పారిశ్రామిక ప్రాంతంలో ఏడు వార్డుల్లో బెట్టింగులుఒకవైపు సాగిస్తూనే, మరోవైపు ఫలితాల కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. గెలుపుపై ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి గతం కంటే భిన్న పరిస్థితులు ఇక్కడ రాజకీయపార్టీల నేతల్లో నెలకొన్నాయి. పైపైకి గెలుపుపై గంభీరంగానే కనిపిస్తున్నా, లోలోపల గుబులు కూడా ఉంది. మంగళవారం వెలువడనున్న ఫలితాలతో ఉత్కంఠకు తెరపడనుంది.

కథలు రాయడంపై వర్క్‌షాప్

మాట్లాడుతున్న బి.హరివెంకట్

ప్రజాశక్తి - ములగాడ : కథలు రాయడం ఒక కళ అని, కొన్ని నియమాలను పాటిస్తే కథలు అద్భుతంగా ఉంటాయని రచయిత, కార్టూనిస్ట్ బి.హరి వెంకట్ అన్నారు. మల్కాపురం శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా సోమవారం స్టోరీస్ రైటింగ్‌పై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ,కథను చిన్నచిన్న పేరాలుగా రాయాలని, చక్కని టైటిల్ పెట్టాలని, కథలో మలుపులు ఉండాలని, అక్షర దోషాలు లేకుండా చూసుకోవాలని, కథలో మంచి సందేశం ఉండాలని సూచించారు.కథలను ఎలా రాయాలో, ఎలా కొనసాగించాలో, ఎలా ముగించాలో విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు రకరకాల కథలు రాసి అందరికీ చదివి వినిపించారు. కార్యక్రమంలో చిత్రకారులు శ్రీనివాస్ మనోహర్, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇపిఎస్. భాగ్యలక్ష్మి,కవి కె.సత్తిరాజు, గ్రంథాలయాధికారి వి.అజయ్ కుమార్ పాల్గొన్నారు. వర్క్ షాప్ అనంతరం శ్రీహరి వెంకట్‌ను సన్మానించారు

విద్యార్థులకు మ్యూజికల్‌చైర్ పోటీలు

భీమునిపట్నం : వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా సోమవారం స్థానిక శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించారు కార్యక్రమంలో శాఖా గ్రంథాలయాధికారి మహేష్,విశ్రాంత హెచ్ఎం దత్తి ఈశ్వరరావు, ఉపాధ్యాయులు సత్య నారాయణ పాల్గొన్నారు

స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు
14న రక్తదానం చేద్దాం

- స్టీల్ సిఐటియు పిలుపు

వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న స్టీల్ సిఐటియు నేతలు

ప్రజాశక్తి-ఉక్కునగరం : విశాఖ స్టీల్‌ప్లాంట్ రక్షణకు రక్తదానం చేద్దామని స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె అయోధ్యరామ్ పిలుపునిచ్చారు. సోమవారం స్టీల్ సిఐటియు ఆధ్వర్యంలో స్టీల్‌ప్లాంట్ సిఎంఎస్ వద్ద ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడబ్ల్యుసి-, ఉక్కునగరంలో ఈనెల 14న నిర్వహించనున్న స్టీల్ ప్లాంట్ రక్షణకు రక్తదానం చేద్దాం' వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో అయోధ్యరామ్ మాట్లాడుతూ 2018 నుంచి స్టీల్ ప్లాంట్ ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్న ప్రధాన ఆశయంతో ఈనెల 14న రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా 1200 రోజులకు పైగా విశాఖ ఉక్కు కార్మికులు చేస్తున్న పోరాటాన్ని మరింత బలోపేతం చేయడంలో ఇదొక ప్రయత్నంగా ప్రతి కార్మికుడు భావించాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో కొత్తగా అధికారంలోకి రానున్న ప్రభుత్వాలు దీనిపై పునరాలోచించి, విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగంలోనే కొనసాగించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. .అంతవరకు పోరాటాన్ని వివిధ రూపాలలో కొనసాగిస్తామనిస్పష్టం చేశారు. కనుక పోరాట పటిమను, స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షిద్దామన్న కోరికపై గల నిబద్ధతను ప్రదర్శించే విధంగా అత్యధిక మంది రక్తదానంలో పాల్గొవాలని పిలుపునిచ్చారు.

స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి మాట్లాడుతూ ఉక్కు యాజమాన్యం కార్మికుల సౌకర్యాలను, హక్కులను కాలరాస్తుంటే గుర్తింపు యూనియన్ చోద్యం చూస్తోందని ఘాటుగా విమర్శించారు. ఇంతమంది కార్మికులను సమాజం ముందు దొంగలుగా, దోషులుగా నిలబెట్టే హక్కు యాజమాన్యానికి ఎక్కడిదని ప్రశ్నించారు. యాజమాన్యం సకాలంలో జీతాలు చెల్లిస్తే కార్మికుల వ్యక్తిత్వ హననం జరిగేది కాదని, దీనిని రాజ్యాంగం కల్పించిన హక్కుగా కాకుండా తమ దయగా యాజమాన్యం భావించడం అత్యంత దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. ఉక్కు ఉద్యోగుల ఇళ్లకు విద్యుత్ ఛార్జీల పెంపుపై కోర్టులను ఆశ్రయించి, యాజమాన్యం అనాలోచిత, అసందర్భ నిర్ణయాలకు విరుద్ధంగా న్యాయపోరాటానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. రానున్న కాలంలో ఇదే రీతిలో యాజమాన్య వైఖరిని ప్రదర్శిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో స్టీల్ సిఐటియు నాయకులు పి శ్రీనివాసరాజు, బి అప్పారావు, కె గంగాధర్, టివికె రాజు, నీలకంఠం, కష్ణమూర్తి, కెవి సత్యనారాయణ, శ్రీనివాసరెడ్డి, దేముడునాయుడు, శశిరెడ్డి, దుర్గాప్రసాద్, సత్యనారాయణ, శ్రీరామ చంద్ర మూర్తి, పిజికె రాజు, సంజీవి. వివిధ విభాగాల కార్యదర్శులు పాల్గొన్నారు.

ఇండోర్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలి



ఎడిఇకి వినతిపత్రం ఇస్తున్న అఖిల పక్ష రాజకీయ పార్టీల నేతలు

ప్రజాశక్తి -గాజువాక : అగనంపూడి ఉక్కు నిర్వాసిత కాలనీలో ఇండోర్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని, ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ కోరారు. సోమవారం స్థానిక అఖిల పక్ష పార్టీల నేతలతో కలిసి అగనంపూడిలోని విద్యుత్ సెక్షన్ కార్యాలయంలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ దాసరి శివశంకర్ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు

ఈ సందర్భంగా బలిరెడ్డి మాట్లాడుతూ, ఉక్కు నిర్వాసిత కాలనీలో దాదాపు 30వేల జనాభా ఉన్నారని,. వైద్యవిధాన పరిషత్ ఏరియా ఆస్పత్రి, పాఠశాలు, కాలేజీలు, బ్యాంకులు ఇంకా ఎన్నో కార్యాలయాలు, దేవాలయాలు ఉన్నాయని, ఇటువంటి ప్రాంతంలో ప్రత్యేకంగా విద్యుత్ సబ్‌స్టేషన్ లేకపోవడంతో విద్యుత్ లోడ్ పెరిగి, వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. టీవీలు, ఫ్రిజ్‌లు, ఫ్యాన్లు, ఎసిలు వంటి విద్యుత్ గృహోపకరణాలు పాడై తీవ్ర నష్టానికి గురౌతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలతో మూడు రోజులుగా విద్యుత్ అంతరాయంతో ప్రభుత్వ అస్పత్రిలో రోగులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా స్థానిక వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ లో విద్యుత్ లేకపోవడంతో తాగునీటి సరఫరాకు ఇబ్బందులు ఏర్పడి, నిర్వాసిత కాలనీతోపాటు పలుచోట్ల దీని ప్రభావం ఉంటుందన్నారు. ఇటువంటి పరిస్థితులను అధిగమించడానికి అగనంపూడిలోని ఉక్కు పునరావాస కాలనీలో ఇండోర్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు.

ఈ సందర్భంగా ఎపిఇపిడిసిఎల్ ఎడిఇ దాసరి శివశంకర్ ప్రసాద్ స్పందిస్తూ, స్థానికుల వినతిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గంతకోరు అప్పారావు, అమర పిన్ని గోవింద, వైసిపి నేతలు కొలిపాక అప్పారావు, తోటాడ చంద్రమౌళి, జనసేన నాయకులు విందుల నారాయణరావు, అమరపిన్ని సోమేశ్వరరావు, బిజెపి నాయకులు కోసూరి తాతారావు, కాంగ్రెస్ నాయకులు దానబాల పాల్గొన్నారు.

కార్మికులకు పని వస్త్రాల పంపిణీ

యూనిఫాం దుస్తులు అందజేస్తున్న సిజిఎం

ప్రజాశక్తి -ములగాడ : హెచ్‌పిసిఎల్ సిఎస్ రిఫైనరీ సొసైటీ కార్మికులకు పని వస్త్రాలను సంస్థ హెచ్‌ఆర్ సీనియర్ మేనేజర్ శ్రీకాంత్ దివాకర్‌దాస్ ఆధ్వర్యంలో సిజిఎం హెచ్‌ఆర్ జి.కిరణ్‌కుమార్ సోమవారం సంస్థ హెచ్‌ఆర్ క్యాంటీన్ ఆవరణలో పంపిణీ చేశారు, హెచ్‌ఆర్ సిపిఎం కిరణ్‌కుమార్ మాట్లాడుతూ సొసైటీ కార్మికులకు, చాలా ఏళ్లులో సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు యూనిఫాం దుస్తులు ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో సంస్థ పాలకవర్గ సభ్యులు ప్రెసిడెంట్ ఎన్‌వి. రమణ, సెక్రెటరీ నూనెల పైడిరాజు, వైస్ ప్రెసిడెంట్ బి.చిన్నారావు, కోశాధికారి వై.ఎ.భాస్కరరావు, డైరెక్టర్స్ సిహెచ్ శ్రీనివాసరావు, ఎస్.శ్రీనివాసరావు, వై.అప్పలరాజు, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

రూ.కోట్లు వ్యయం.. ఏదీ ప్రయోజనం.!

- నిర్మించి ఏడాది గడచినా ప్రారంభానికి నోచుకోని గిరిజన గురుకుల భవనం
- అవస్థలు పడుతున్న విద్యార్థులు : పట్టించుకోని అధికారులు, నేతలు

ఏడాదైనా ప్రారంభానికి నోచుకోని గిరిజన గురుకుల భవనం

ప్రజాశక్తి -మధురవాడ : రూ.కోట్లతో నిర్మించిన భవనం నేటికీ నిరూపయోగంగానే ఉంది. దీంతో విద్యార్థులు పాత భవనంలోనే విద్యను కొనసాగిస్తున్నారు. మధురవాడ సమీపంలోని మారికవలస వద్ద గిరిజన గురుకుల ప్రతిభ ఇంగ్లిష్ మీడియం పాఠశాల ఉంది. ప్రవేశ పరీక్ష ఆధారంగా ఐదో తరగతి నుంచి పదోతరగతి వరకు విద్యార్థులకు ప్రవేశాలు కల్పిస్తారు. విద్యార్థులకు మెరుగైన వసుతులు కోసం గిరిజన గురుకుల సంస్థ 2022లో రూ.3.5 కోట్లుతో భవనం నిర్మాణం చేపట్టింది. అందులో విశాలమైన తరగతి గదులు, ల్యాబ్‌లు, ఉపాధ్యాయులకు విశ్రాంతి గదులు తదితర వసతులతో గత ఏడాది భవన నిర్మాణం పూర్తిచేశారు. కానీ ఇప్పటి వరకు అందుబాటులో తీసుకురాలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని ఆ భవనాన్ని వినియోగంలోకి తీసుకోని రావాలని పలువురు కోరుతున్నారు.

గంటాను కలిసిన టిడిపి నేతలు

గంటాకు శుభాకాంక్షలు తెలుపుతున్న టిడిపి నేతలు

ప్రజాశక్తి-పద్మనాభం : భీమిలిలో టిడిపి విజయం, రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వస్తుందని ఎగ్జిట్ పోల్స్ సానుకూల ఫలితాలు వెలువడిన నేపథ్యంలో భీమిలి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గంటా శ్రీనివాసరావును మండల టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం గంటా స్వగృహంలో ఆయనను కలిసి, గంటాకు పుష్పగుచ్ఛం అందజేసి, ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు వారితో మాట్లాడుతూ, ఎటువంటి తగాదాలు లేకుండా కార్యకర్తలు నాయకులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు కె.రమణ, మాజీ జెడ్‌పిటిసి కె దామోదరరావు, మాజీ ఎంపిపి డి.గోపీబాబు, మాజీ టిడిపి మండల అధ్యక్షుడు పీవీ రమణ, సీనియర్ టీడీపీ నాయకులు ఈగల శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

పరవాడ డిఎస్‌పి సత్యనారాయణ

ప్రజాశక్తి -మునగపాక

ఈనెల 6వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని, దానిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని పరవాడ డివిజన్ డిఎస్‌పి కేవీ సత్యనారాయణ హెచ్చరించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌కు సోమవారం విచ్చేసిన ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. డివిజన్ పరిధిలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని, కౌంటింగ్ సమయంలో కూడా ప్రజలంతా స్నేహభావంతో మెలగాలని సూచించారు. కౌంటింగ్ కేంద్రాలకు పోటీ చేసిన అభ్యర్థులు, గుర్తింపు పొందిన, పాసులు కలిగిన ఏజెంట్లు మాత్రమే అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. కౌంటింగ్ కేంద్రాలకు రెండు కిలోమీటర్ల మేర రెడ్ జోన్ ప్రకటించి ఉన్నందున ఇతరులు ఎవరైనా వెళ్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఇంటి వద్దనే టీవీ, సెల్‌ఫోన్‌ల ద్వారా ఎప్పటికప్పుడు ఫలితాలు సమాచారం తెలుస్తుందన్నారు. గెలిచిన వారిని కవ్వించడం, ఓడిన వారిని హేళన చేయడం, దాడులు చేయడం వంటివి చేస్తే చర్యలు తప్పవని, అవసరమైతే రౌడీషీటర్‌గా నమోదు చేయడానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. అల్లర్లు జరగకుండా మూడు రోజులపాటు మద్యం షాపులు మూసివేయడం జరిగిందని, పట్టుబడతే చర్యలు తప్పవన్నారు. ఈ సమావేశంలో స్థానిక ఎస్సై పి.ప్రసాదరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఎస్‌పి సత్యనారాయణ

సంయమనం పాటించాలి

దేవరాపల్లి : మంగళవారం ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ప్రజలంతా సంయమనం పాటించాలని, ఎక్కడైనా కొట్లాటలు, గొడవలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని దేవరాపల్లి ఎస్ఐ డి.నాగేంద్ర సోమవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉందన్నారు. ప్రజలంతా ఒక్క దగ్గర గుమ్మిగూడి, రెచ్చగొట్టే విధంగా మాట్లాడటం, ఊరేగింపులు, బాణాసంచా కాల్చడం వంటివి పూర్తిగా నిషేధమని, అలా ఎవరైనా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తహసీల్దార్ దగ్గర చేసిన బైండోవర్ డబ్బులు కట్టించబడతాయన్నారు. ఎలక్షన్ సమయంలో గొడవల్లో ఉండి వారిపై పోలీసు కేసులు నమోదైతే, తర్వాత ప్రతి ఎలక్షన్లోనూ వారిపై దీని ప్రభావం ఉంటుందనే విషయం గుర్తుంచుకోవాలని హితవుపలికారు. గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఎస్ఐ నాగేంద్ర పిలుపునిచ్చారు.

సరుగుడు నార్లు తీస్తున్న రైతులు

పలు గ్రామాల్లో సరుగుడు నాట్లు

ప్రజాశక్తి - బుచ్చయ్యపేట

వాతావరణం చల్లబడడంతో పాటు రైతులు సరుగుడు నాట్లు వేస్తున్నారు. మండలంలోని దిబ్బిడి, బుచ్చయ్యపేట, కందిపూడి, రాజాం తదితర గ్రామాల్లో ఇప్పటికే రైతులు పొలాలను దుక్కులు చేసి సరుగుడు నాట్లు వేయడానికి సిద్ధంగా ఉంచుకున్నారు. ఈ నేపథ్యంలో నైరుతి కారణంగా వర్షాలు కురుస్తుండడంతో రైతులు సరుగుడు నారును కొనుగోలు చేసుకుని నాట్లు వేస్తున్నారు. కొద్ది కాలంగా చెరుకు పంటకు సరైన గిట్టుబాటు ధర లేకపోవడంతో పలు గ్రామాల్లో రైతులు సరుగుడు వైపు ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో చల్లగా ఉండడంతో రైతులు సరుగుడు నాట్లు వేస్తున్నారు

నేడు మంచినీటి సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - యలమంచిలి

యలమంచిలి మున్సిపాలిటీలో మంగళవారం మంచినీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందని ఇన్‌ఛార్జి కమిషనర్ ప్రభాకరరావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీకి మంచినీరు సరఫరా చేసే సోమిదేవుపల్లి హెడ్ వాటర్ వర్క్సులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినట్లు పేర్కొన్నారు. దీని కారణంగా 4వ తేదీ మంగళవారం మున్సిపాలిటీలోని 4 నుండి 19వ వార్డులు, 25వ వార్డుల పరిధిలోని పాతవీధి, తులసీనగర్, ఓరుగంటివారి వీధి, రంగావారి వీధి, ఉల్కాపేట, ఎస్‌సి కాలనీ, కాకివాని వీధి, కోర్డుపేట, ధర్మవరం, కొత్తపేట, మిలట్రీ కాలనీ, గాంధీనగర్, నెహ్రూనగర్, ఫైర్‌ఆఫీసు కాలనీ, ఎఎస్‌ఆర్ కాలనీ, రామనగర్, ఎన్టీఆర్ కాలనీల్లో తదితర ప్రాంతాల్లో మంచినీటి కుళాయిల నుండి నీటి సరఫరా కాదని పేర్కొన్నారు. పైన పేర్కొన్న వార్డులకు ట్యాంకర్లద్వారా మంచినీరు సరఫరా చేయబడుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీరు సెల్ 7337224401 సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

ఎన్నికల ఫలితాలపై ఉత్కంఠ

ప్రజాశక్తి- కె.కోటపాడు

మంగళవారం వెలువడనున్న పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై మాడుగుల నియోజకవర్గంలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఎన్డీఏ కూటమి, వైసిపి శ్రేణులు ఎవరికి వారు గెలుస్తామని చెబుతున్నా.., గట్టిగా ఎవరూ చెప్పలేకపోతున్నారు. అభ్యర్థుల ఎంపిక ముందు మాడుగుల నియోజవర్గంలో వైసిపి మూడోసారి కూడా విజయకేతనం ఎగరవేస్తుందని సర్వేలు చెబుతున్న తరుణంలో వైసిపి అధిష్టానం అసెంబ్లీ బరి నుంచి బూడి ముత్యాల నాయుడును తప్పించి ఆయన కుమార్తె, ప్రస్తుత కె.కోటపాడు జడ్పిటిసి ఈర్లే అనురాధను మాడుగుల నియోజవర్గం అభ్యర్థిగా ప్రకటించింది. ముత్యాల నాయుడును అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా నిర్ణయించడంతో వైసిపి శ్రేణులు డీలాపడ్డాయి. అనురాధకు అంతగా రాజకీయ అనుభవం లేకపోవడం, కొంతవరకు ఆ పార్టీకి మైనస్ కాగా, ముత్యాల నాయుడు కుమారుడు రవికుమార్ ఎన్నికల దగ్గర పడినప్పటి నుంచి ముత్యాల నాయుడుతో ప్రతిరోజు గొడవలు పడేవారు. ఈ విధంగా ముత్యాల నాయుడుకు ఇంటి పోరు ఎక్కువైంది. దీంతో పాటుగా నియోజవర్గంలో కొంతమంది ముఖ్య నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం, బిజెపిలో చేరారు.

తెలుగుదేశం పార్టీలో మొదట పైలా ప్రసాదరావును అభ్యర్థిగా ఆ పార్టీ అధిష్టానం ప్రకటించింది. అయితే మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, నియోజకవర్గం ఇన్‌చార్జి పివిజి.కుమార్ పైలాకు సహకరించలేదు. దీంతో పార్టీ

అధిష్టానం పైలా ప్రసాదరావును తప్పించి మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తికి మాడుగుల టికెట్టు కేటాయించింది. దీంతో పైలా వర్గీయులు కొంత నిరాశ చెందారు. ఈ నేపథ్యంలో రెండు పార్టీల్లో గెలుపు గందరగోళం ఉంది తప్ప గెలుపు ధీమా ఏ ఒక్కరికీ లేదు. తెలుగుదేశం పార్టీ గెలుస్తుందని నమ్మకంతో కొంతమంది బెట్టింగులు కాయడానికి ముందుకొచ్చినప్పటికీ వైయస్సార్ పార్టీ వాళ్లు స్పందించలేదని కొంతమంది టిడిపి నాయకులు అంటున్నారు. ఏదిఏమైనా ఈసారి జరిగిన అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలు గెలుపుపై ఉత్కంఠ తప్ప ఏ పార్టీకి పూర్తిస్థాయిలో నమ్మకం కుదరలేదు.

కల్లుగీత కార్మికులను ఆదుకోవాలి

ప్రజాశక్తి- కె.కోటపాడు

ఆంధ్రప్రదేశ్లో నూతనంగా ఏర్పడే ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా కల్లుగీత కార్మికులను ఆదుకోవాలని ఎపి కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర దేవుడు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గీత కార్మికులకు బడ్జెట్లో 5 వేల కోట్లు నిధులు కేటాయించి ఖర్చు చేయాలని, ప్రమాదవశాత్తు వృత్తిలో మరణిస్తే రూ.10వేలు డిపార్ట్మెంట్ ద్వారా అందజేయాలని, పింఛను రూ.5000కు పెంచాలని, గీత కార్మికులకు వైన్ షాపులో 40శాతం కేటాయించాలని కోరారు. గీత కార్మిక కుటుంబంలో పిల్లలకు వివాహం జరిగినట్లయితే నెల రోజుల్లో లక్ష రూపాయలు పెళ్ళికానుక ఇవ్వాలని, విద్య వైద్యం ఉచితంగా అందజేయాలని, నిడదవోలులో ఉన్న తాటి బెల్లం కార్పొరేషన్‌కు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని, తాటి చెట్టుకు కిస్తూ పది రూపాయలు చొప్పున కట్టించుకొని కల్లుగీతను అభివృద్ధి చేయాలని, తాటి చెట్లు నరికిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-దేవరాపల్లి

దేవరాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద జిల్లా అంధత్వ నివారణ సంస్థ సౌజన్యతో విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 120 మంది కంటి రోగులను పరీక్ష చేయగా 40 మందికి కంటి ఆపరేషన్ ఆసుపత్రికి తరలించారు. కంటి నరాలు చికిత్స, కంటి పై పొర చికిత్స, కంటి నీటి కాసుల చికిత్స, కంటి రెప్పలా చికిత్స, చిన్నపిల్లల కంటి చికిత్స కోసం ప్రత్యేకంగా ప్రముఖ డాక్టర్లు (స్పెషలిస్టులు) వచ్చి వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో దేవరాపల్లి పిహెచ్సి వైద్యాధికారులు ఈ పూజ్య మేఘన, వనజ, భవాని, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, శంకర్ ఫౌండేషన్ ఆప్తాలమిక్ ఆఫీసర్ హరిచందన, క్యాంపు కోఆర్డినేటర్ సిహెచ్ అశ్విని కుమార్, నర్సింగ్ స్టాఫ్ దేవి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కంటి ఆపరేషన్ల నిమిత్తం బయలుదేరిన రోగులు

కందిపప్పుకు ఎగనామం

- తెల్లరేషన్ కార్డుదారులకు సరఫరా చేయని ప్రభుత్వం

- పేదలకు అందని పౌష్టికాహారం

ప్రజాశక్తి - యలమంచిలి

బహిరంగ మార్కెట్లో కందిపప్పు ధర ఆకాశానంటుతోంది. ఇటువంటి సమయంలో రేషన్ డిపోల ద్వారా పేదలకు సబ్సిడీపై కంది పప్పు అందించాల్సిన ప్రభుత్వం చేతులెత్తేసింది. గత మూడు నెలలుగా ఇదే తంతు జరుగుతోంది. 25 శాతం కందిపప్పు రప్పిస్తున్నామని, అది కూడా సేల్ కాక ఉండిపోవడంతో డీలర్లు నష్టపోతున్న కారణంగా కందిపప్పు రప్పించడం లేదని సరుకులు పంపిణీ చేసేవారు చెబుతున్నారు. ఇదంతా అబద్ధమని, తాము అడిగినా కందిపప్పు లేదంటున్నారని కార్డుదారులు వాపోతున్నారు.

యలమంచిలి మండలం, మున్సిపాలిటీలో మొత్తం 21 వేల తెల్లరేషన్ కార్డుదారులున్నారు. వారెవరికీ కందిపప్పు ఇవ్వడం లేదు. దీంతో పేదలు పౌష్టికాహారానికి దూరమవుతున్నారు. రెండు నెలల క్రితం బియ్యం బదులు ఒక కేజీ చోడిపిండి ఇచ్చారు. అంతకు ముందు ఒక కేజీ గోధుమ పిండి ఇచ్చారు. ఇప్పుడు మాత్రం బియ్యంతో పాటు అరకేజీ పంచదార మాత్రమే ఇచ్చారని లబ్ధిదారులు వాపోతున్నారు. నిజానికి తెల్లరేషన్ కార్డుదారులందరికీ మనిషికి 5కేజీల బియ్యం, అరకిలో పంచదార, కిల్లో కందిపప్పు అందజేయాలి. డీలర్లను, సివిల్ సప్లై అధికారులను ప్రశ్నిస్తే మనిషికి నెల నెలా 5కేజీల బియ్యం కేంద్ర ప్రభుత్వమే ఇస్తోందని, పంచదార, కందిపప్పు లాంటి మిగిలిన సరుకులు సబ్సిడీపై ఇవ్వాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదని చెబుతున్నారు. ఈ విధి విధానాలతో పనిలేని సామాన్య కార్డుదారులు మాత్రం ప్రతి నెలా కల్లబొల్లి మాటలకు మోసపోతున్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అందించాల్సిన కిలో రూపాయి బియ్యం ఎగ్గొట్టి చాల కాలమైంది. కందిపప్పును కూడా ఇప్పుడు ఎగొట్టిన జాబితాలోకి చేర్చింది. వాహనం వచ్చిన సమయానికి ఇంటి దగ్గర ఉన్నవారు మాత్రమే సరుకులు తీసుకోగలుగుతున్నారు. ఇంట్లో లేనివారి కోసం ఆయా సచివాలయాల దగ్గర 14వ తేదీన సరుకుల ఎండియు వాహనం ఉంచి సరుకులు పంపిణీ చేయాలన్న నిబంధన ఉన్నా వాటిని డీలర్లు పాటించడం లేదు. సరుకుల పంపిణీపై పర్యవేక్షణ లేకపోవడమే ఈ దుస్థితికి కారణమని కార్డుదారులు వాపోతున్నారు.

సీతారామరాజు కాలనీలో సరుకులు తీసుకుంటున్న కార్డుదారులు

డిసిహెచ్‌ఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీనివాసరావు

నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం

రాష్ట్ర కార్యదర్శిగా శ్రీనివాసరావు

ప్రజాశక్తి -అనకాపల్లి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా గొంపాన శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్ చంద్రశేఖర్ అధ్యక్షతన విజయవాడలో జరిగిన సమావేశంలో శ్రీనివాసరావును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు నియమిత ఉత్తర్వులను సోమవారం జిల్లా ఆసుపత్రి సేవల సమన్వయకర్త, ఎన్టీఆర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఆర్ఎంఓ గౌతమ్‌లను మర్యాదపూర్వకంగా కలిసి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావును డిసిహెచ్ఎస్, ఆర్ఎంఓలు అభినందించారు.

అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి -సీలేరు

ఎన్నికల ఫలితాల అనంతరం రాజకీయ పార్టీ నాయకులు, వారి మద్దతుదారులు అల్లర్లు, గొడవలు సృష్టించిన కఠిన చర్యలు తప్పవని జికె.వీధి సిఐ అశోక్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. క్షణికావేశాలకు పోయి గొడవలు తెచ్చుకోవద్దని, కేసుల్లో ఇరుక్కొని జీవితాలు పాడు చేసుకోవద్దని హితవుపలికారు. ప్రశాంతంగా ఎన్నికల కౌంటింగ్ జరిగేందుకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ముందస్తు అనుమతులు ఉన్న వారికే మాత్రమే కౌంటింగ్ వద్దకు వెళ్లేందుకు అనుమతిస్తామని స్పష్టం చేశారు. కౌంటింగ్ ఏజెంట్లకు, విలేకరులకు ఎన్నికల సిబ్బందికి మాత్రమే పాడేరు కౌంటింగ్ కేంద్రాలకు వెళ్లడానికి అనుమతి ఉందని స్పష్టం చేశారు.

వైసిపి శ్రేణుల ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి -అనకాపల్లి

రాష్ట్రంలో వైసీపీ మళ్లీ అధికారంలోకి రావాలని, వైయస్ జగన్మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి కావాలని అనకాపల్లి శాసనసభ అభ్యర్థి మలసాల భరత కుమార్ ఘన విజయాన్ని ఆకాంక్షిస్తూ వైఎస్ఆర్సిపి పార్టీ ముఖ్య నేతలు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ, రాష్ట్ర వైద్య విభాగ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొడ్డేడ లక్ష్మీనరసింహారావు, జిల్లా యువజన విభాగ ప్రధాన కార్యదర్శి, సత్యనారాయణ స్వామి దేవాలయం చైర్మన్ కేఎం నాయుడు, విల్లూరి సంతోష్ అధ్వర్యంలో మంగళవారం నూకాంబిక అమ్మ వారి దేవస్థానం అమ్మవారి పాదాల వద్ద 228 కొబ్బరికాయలు సమర్పించుకున్నారు. తదనంతరం అమ్మవారి ఉత్సవ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు శ్రీధరాల మనోజ్, మున్నూరు శ్రీనివాసరావు, ఆడారి ఉమా శ్రీనివాసరావు, దాడి నారాయణరావు, పెంటకోట అప్పలనాయుడు, రాయవరపు జోగి రాజు, నడిగట్ల మధు, దొడ్డి హరిబాబు, ఆవుభట్ల మల్లేష్, మద్దాల సురేష్, సూరిశెట్టి రవి, వాసుపల్లి తాతీయులు, ఆర్ మహలక్ష్మి నాయుడు, కాండ్రేగుల రాము, కాండ్రేగుల శ్యామ్, కాండ్రేగుల తులసి, కొణతాల గోవిందు, కొంకి శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

నూకాంబిక ఆలయం వద్ద పూజలు చేస్తున్న వైసిపి కార్యకర్తలు

కౌంటింగ్ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

ప్రజాశక్తి-అనకాపల్లి

ఈ నెల 4న శంకరం వద్ద గల ఫ్యూచర్ వరల్డ్ స్కూల్ వేదికగా జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహణకు యంత్రాంగం తరఫున పటిష్ట ఏర్పాట్లు చేశామని, అధికారులకు, సిబ్బందికి శిక్షణ కూడా అందజేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. జిల్లాలో కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించి ఇప్పటి వరకు చేసిన ఏర్పాట్లను వివరించారు. పార్లమెంటు పరిధిలోనూ, అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోనూ పోలైన ఓట్లను లెక్కించేందుకు గాను కౌంటింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపునకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకున్నామని, మూడంచెల భద్రతా ప్రమాణాలను పాటిస్తున్నామని చెప్పారు. ప్రతి కేంద్రంలో 14 టేబుళ్ల ద్వారా లెక్కింపు ప్రక్రియ వేగవంతంగా జరిగేందుకు వీలుగా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. అవసరమైన సాంకేతిక ఏర్పాట్లు చేశామని, సిబ్బందిని కూడా కేటాయించామని కలెక్టర్ వివరించారు. సిబ్బంది అనుసరించాల్సిన విధానాలపై, కౌంటింగ్ ఏజెంట్లు పాటించాల్సిన నియమాలపై ఇదివరకే తెలియజేశామని చెప్పారు. కౌంటింగ్ ఏజెంట్లు తెల్లకాగితం, పెన్, పెన్సిల్ మాత్రమే తీసుకురావడానికి అనుమతి ఉందని స్పష్టం చేశారు. కౌంటింగ్ కేంద్రం లోపల సీసీ కెమెరాలు అమర్చామని, సీటింగ్ అరెంజ్మెంటు కూడా చేశామని చెప్పారు. పార్కింగ్, ఇతర భద్రతాపరమైన చర్యల గురించి కలెక్టర్ వివరించారు.

ఉత్సాహంగా వేసవి విజ్ఞాన శిబిరాలు

గ్రంథాలయాల్లో విద్యార్థులకు పలు రకాల పోటీలు

ప్రజాశక్తి-మునగపాక

స్థానిక శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాలలో భాగంగా సోమవారం గ్రంథలయాధికారి ఎల్వి రమణ విద్యార్థులకు నీతి కథలు చదివించి, చెప్పించారు. కథలు చదవడం వలన కలిగే ఉపయోగాలను విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు. ఆటలు ఆడటం వలన మానసిక వికాసం మెరుగుపడటంతో పాటుగా శారీరక దారుఢ్యం పెంపొందించుకోవచ్చని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

మునగపాకలో పుస్తక పఠనం చేస్తున్న విద్యార్థులు

నక్కపల్లి : మండలంలోని చినదొడ్డిగల్లు గ్రంథాలయంలో సోమవారం గ్రంథాలయ అధికారి జనార్ధన్ ఆధ్వర్యంలో చిన్నారుల నృత్య ప్రదర్శన పోటీలు ఎంతగానో అలరించాయి. దేశభక్తి, సినీ గేయాలకు చిన్నారులు ఎంతో ఉత్సాహంతో నృత్యం చేశారు. నక్కపల్లి శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి గోవిందేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు క్యారమ్స్ పోటీలు నిర్వహించారు

చీడికాడ : స్థానిక శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాల్లో భాగంగా విద్యార్థులకు లెమన్ స్పూన్, ఖోఖో పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి జోగేశ్వరి పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్ : స్థానిక శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి పి.దయమంతి ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపు నిర్వహించారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పి.ప్రభాకర్ విద్యార్థులతో వ్యాయామం చేయించారు. జెడ్పిహెచ్ బాలికల క్రాఫ్ట్ ఉపాధ్యాయుని రజని బ్యాంగిల్స్‌తో పువ్వులను ఎలా చేయాలో చూపించారు.

గొలుగొండ : స్థానిక శాఖ గ్రంథాలయంలో బుక్ రీడింగ్, స్టోరీ టెల్లింగ్ నిర్వహించారు. ఉపాధ్యాయుడు మురళి మాట్లాడుతూ, పిల్లలు అందరూ క్రమశిక్షణగా ఉండాలని కోరారు. విశ్రాంత గ్రంథ పాలకుడు మురళీకృష్ణ నీతి కథలు బోధించారు. అనంతరం క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధి.కారి రాజుబాబు పాల్గొన్నారు.

నక్కపల్లి గ్రంథాలయంలో నృత్యం చేస్తున్న విద్యార్థులు

అక్రమ పార్కింగ్‌తో రాకపోకలకు అంతరాయం

ఇరుకు రహదారులతో అవస్థలు

రైల్వేస్టేషన్‌కు వెళ్లే రోడ్డులో వాహన పార్కింగ్‌తో ఇరుకుగా మారిన దృశ్యం

ప్రజాశక్తి - యలమంచిలి

పట్టణంలో వాహనాలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. వాటికి తగ్గట్టుగా రోడ్లు విస్తరణ జరగడం లేదు. రాను రాను ఇరుకౌతున్న రోడ్లతో వాహన చోదకులు అవస్థలు పడుతున్నారు. యలమంచిలి రైల్వే స్టేషన్ రోడ్డు నిత్యం బిజీగా ఉంటుంది. ప్రతి నిత్యం వేలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. దాన్ని దృష్టిలో ఉంచుకొని దశాబ్దం కిందటే విస్తరణ పనులు చేపట్టారు. విస్తరణ అయితే జరిగింది కాని దానికి తగ్గట్టు సదుపాయాలు పెంచలేదు. ఇటీవల తిరిగి విస్తరణ పనులు చేపట్టారు. రెండు వైపులా చెరోపక్కా మరో మీటరు పెంచి సిమెంట్ రోడ్డుగా మార్చారు. డివైడర్ పక్కన కూడా సిమెంట్‌తో వేసి రోడ్డులో కలిపారు. డివైడర్‌ను ఎవరూ దాటలేనంత ఎత్తులో ఇనప కంచె కూడా వేశారు. అయితే రోడ్డు విస్తరించిన తర్వాత అంతకు ముందులాగే మళ్లీ ఆక్రమణలకు గురైంది. బస్టాండ్ మొదలుకొని రైల్వే స్టేషన్ వరకూ ఇరువైపులా వాహనాల పార్కింగ్‌లు చేయడంతో వాహన చోదకులను అవస్థల పడుతున్నారు. మున్సిపల్ అధికారులు వెంటనే రోడ్డు ఆక్రమణలు తొలగించాలని, పెరిగిన వాహనాలకు అనుగుణంగా రోడ్డు విస్తరణ చేపట్టాలని, వాహనాల పార్కింగ్‌కు స్థలం కేటాయించాలని వాహన చోదకులు, ప్రయాణికులు కోరుతున్నారు.

భవనం వీధిలో ఇరుకు

పట్టణంలో ప్రధాన మెయిన్‌రోడ్డును ఆనుకొని ఉన్న భవనం వీధిలో ఐదేళ్ల కాలంలో వ్యాపారాలు విరివిగా పెపరిగా పెరిగాయి. ముఖ్యంగా బంగారం, వెండి దుకాణాలు ఈ వీధిలోనే ఉన్నాయి. క్రమంగా ఈ వీధిలోని ఇళ్లన్నీ షాపులుగా రూపాంతరం చెందాయి. దాంతో ఆయా షాపుల యజమానులు, అందులో పనిచేసేవారి బైక్‌లతోనే ఆ వీధంతా నిండిపోతుంది. కష్టమర్ల వాహనాలు ఆగడానికి కూడా జాగా ఉండనంత ఇరుకు సందుగా మారిపోయింది. దీంతో ఈ వీధిలో ప్రయాణించడానికి ఇబ్బంది పడుతున్నారు. ఈ వీధిలో కూడా పార్కింగ్ సమస్య అధికంగా ఉంది. ఈ సమస్య పరిష్కారానికి కూడా మున్సిపల్ అధికారులు ప్రత్యామ్నాయాలు ఆలోచించాలని ప్రజలు కోరుతున్నారు.

భవనం వీధిలో ఇరువైపులా నిలిపిన బైక్‌లు

అభ్యర్థుల భవితవ్యం తేలేది నేడే...

ప్రజాశక్తి-నక్కపల్లి:గడిచిన 20 రోజులుగా ఓట్ల ఫలితాల కోసం ఎదురు చూస్తున్న ఉత్కంఠకు నేడు తెరపడనుంది. పాయకరావుపేట నియోజకవర్గంలో ప్రధాన పార్టీల అభ్యర్థుల్లో టెన్షన్ మొదలైంది. మరి కొద్ది గంటల్లో టెన్షన్ కు తెరపడనుంది. ప్రధాన పార్టీలైన కూటమి, వైసీపీల మధ్య నువ్వా నేనా అన్నట్టుగా పోటీ ఉన్నప్పటికీ పేట ఎవరికీ వరిస్తుందో కొద్ది గంటల్లో తేలనుంది. మే 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల కు సంబంధించి ఓట్ల లెక్కింపు మంగళవారం 4వ తేదీన అనకాపల్లిలో జరగనుంది.

పాయకరావుపేట నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో నక్కపల్లి, పాయకరావుపేట, ఎస్ రాయవరం, కోటవురట్ల మండలాల్లో 250744 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 123363, మహిళలు 127379, ఇతరులు 2 మంది ఉన్నారు. మే 13న జరిగిన ఎన్నికల్లో పురుషులు 102411, మహిళలు 104214, ఇతరులు 1, మొత్తం 206626 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గంలో 82.41 శాతం పోలింగ్ నమోదైన విషయం తెలిసిందే. గతం కన్నా పోలింగ్ శాతం అత్యధికంగా నమోదయింది.

బరిలో వీరే ..

పాయకరావుపేట నియోజకవర్గం అసెంబ్లీ స్థానానికి గాను 9 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. వీరిలో వంగలపూడి అనిత (తెలుగుదేశం),కాకర నరసింహారావు (బహుజన సమాజ్ పార్టీ), కంబాల జోగులు (వైసిపి),బోని తాతారావు (కాంగ్రెస్), కృష్ణ స్వరూప్ వడ్లమూరి (దళిత బహుజన పార్టీ), నాగేశ్వరరావు (జై భారత్ నేషనల్ పార్టీ), పరవాడ రామకృష్ణ (ప్రబుద్ధ రిపబ్లిక్ పార్టీ), భూర్తి ఏసయ్య (స్వతంత్ర అభ్యర్థి), శెట్టిబత్తుల ధర్మరాజు (స్వతంత్ర అభ్యర్థి) లుగా పోటీలో నిలిచారు. వీరిలో పోటా పోటీగా ప్రధాన పార్టీ అభ్యర్థులు నిలిచారు.

1962 నుంచి ఎస్సి లకు రిజర్వ్ కాబడిన పేటలో ఇప్పటివరకు 15 సార్లు ఎన్నికలు జరిగాయి. మొదటిలో ఇండిపెండెంట్ , తర్వాత సిపిఐ, 4 దఫాలు కాంగ్రెస్, 7 సార్లు టిడిపి, 2 పర్యాయాలు వైసిపి అభ్యర్థులు గెలుపొందారు. 2019 ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా గొల్ల బాబురావు వైసీపీ తరుపున పోటీ చేసి, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి.బంగారయ్య పై 31189 ఓట్ల అత్యధిక మెజారిటీతో బాబురావు గెలుపొందారు. 2024 ఎన్నికల్లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కంబాల జోగులు ను బరిలో దింపింది.టిడిపిలో అభ్యర్థిగా వంగలపూడి అనిత పోటీలో నిలిచారు. వీరిలో విజయం ఎవరిని వరిస్తుందో మంగళవారం ఓట్ల లెక్కింపులో తేలనుంది.

కౌంటింగ్‌కు సిద్ధం

ప్రజాశక్తి -పాడేరు: కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు రిటర్నింగ్ అధికారులు జాగ్రత్తలు చేపట్టారు. స్ట్రాంగ్ రూముల సీలు తీసిన దగ్గర నుండి కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రతి అంశం వీడియో చిత్రీకరణ జరిగే విధంగా, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ చర్యలు చేపట్టారు. జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులను అప్రమత్తం చేశారు. కౌంటింగ్ సిబ్బంది, ఏజంట్లు ఎవ్వరికీ మొబైల్స్, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకు వెళ్లడానికి అనుమతి లేదు.

కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు

అరకు, పాడేరు అసెంబ్లీ నియోజకవర్గాలకు, అరకు పార్లమెంటుకు సంబంధించి ఓట్ల లెక్కింపునకు జిల్లా కేంద్రం పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గం , పార్లమెంట్ సెగ్మెంట్‌కు సంబంధించి రంపచోడవరం జూనియర్ కళాశాలలో కౌంటింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు.

పోలైన ఓట్లు, లెక్కింపు ఇలా..

అరకు అసెంబ్లీ నియోజకవర్గంలో 304 పోలింగ్ కేంద్రాలలో పోలైన 1,74588 ఓట్లు, పాడేరులో 318 పోలింగ్ కేంద్రాల్లో పోలైన 1,58,757 ఓట్లు, రంపచోడవరంలో 399 పోలింగ్ కేంద్రాల్లో పోలైన 2,08,025 ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నారు. అరకు అసెంబ్లీ కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపునకు 14 టేబుల్స్, పాడేరు అసెంబ్లీ కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపునకు 14 టేబుల్స్, రంపచోడవరంలో 20 టేబుల్స్ ఏర్పాటు చేశారు. అరకులో 22 రౌండ్లు లెక్కింపు ఉంటుందని, పాడేరులో 23రౌండ్లు, రంప చోడవరంలో 20 రౌండ్లు లెక్కింపు జరుగుతుందని జిల్లా ఎన్నికల ప్రధాన అధికారి విజయ సునీత తెలిపారు.

ముందుగా పోస్టల్ బ్యాలెట్లు లెక్కింపు

ముందుగా పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు జరుగుతుందని అరకులో 3492, పాడేరులో 2546, రంప చోడవరం లో 4123 కలిపి మొత్తం 10,161 పోస్టల్ బ్యాలెట్లతో పాటు అప్పటి వరకు అందిన సర్వీసు ఓట్లను లెక్కించడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు 113 మంది నుంచి సర్వీస్ ఓట్లు చేరాయని కలెక్టర్ వెల్లడించారు. ఓట్ల లెక్కింపులో ఎటువంటి లోటు పాట్లు జరగకుండా సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు.

కేంద్రాల వద్ద పటిష్ట ఏర్పాట్లు

కౌంటింగ్ సిబ్బందిని అరకు, పాడేరు నుండి రంపచోడవరంకు, రంపచోడవరం నుండి పాడేరు, అరకుకు తరలించ డానికి అవసరమైన బస్సులను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు., కౌంటింగ్ కేంద్రాల వద్ద బయోటాయిలెట్ల ఏర్పాటుకు, అంబులెన్స్, వైద్య శిబిరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు., నిరంతర విద్యుత్ సరఫరా, జనరేటర్ ఏర్పాటుకు, అగ్నిమాపక పరికరాలు, శకటం ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకున్నారు.

కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎస్పీ తుహిన్ సిన్హా పర్యవేక్షణలో మూడంచెల భద్రతా చర్యలు చేపట్టారు. ఓట్ల లెక్కింపు సిబ్బంది ఏజెంట్లు తదితరులను వంద మీటర్ల ఫరిధిలో గుర్తింపు కార్డు తనిఖీ చేసి మాత్రమే కౌంటింగ్ కేంద్రానికి పంపించేందుకు ఏర్పాట్లు చేశారు. రెండవ దశలో గ్యాంగ్ వే లకు పంపించే ముందు మెటల్ డిటెక్టర్ తనిఖీ, ఎటువంటి ఎలక్ట్రానిక్ డివైజ్లు, మొబైల్స్ లోపలికి అనుమతించకుండా చర్యలు తీసుకున్నారు. మూడవ దశలో సిఆర్పిఎఫ్ భద్రత ఏర్పాటు చేశారు.

మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు

పలు చోట్ల మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి-రోలుగుంట:రోలుగుంట మండలం బుచ్చంపేట గ్రామంలో సోమవారం 73 మద్యం బాటిళ్లను స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేష్ తెలిపారు. ఈ మేరకు గ్రామంలో దాడులు నిర్వహించి గాలి నూకరాజు వద్ద ఈ మద్యం సీసాలను పట్టుకున్నామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మాడుగుల: మాడుగులలో అక్రమంగా నిలువచేసిన రూ.20వేల విలువగల మద్యం సీసాలను మాడుగుల స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సిబ్బంది పట్టుకున్నారు. 119 మద్యం సీసాలతో సోమవారం మధ్యాహ్నం ఒక వ్యక్తిని అరెస్టు చేసినట్లు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఎస్సై కే.హనుమంతు ప్రకటనలో పేర్కొన్నారు. మాడుగులలోని రాజ వీధిలో బెజవాడ రాజేష్ వ్యక్తి గృహం బయట అక్రమంగా నిలువ ఉంచిన 119 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు. ఈ దాడులలో ఎస్ఈబి పాల్గొన్నట్లు ఎస్సై కె.హనుమంతు తెలిపారు.

హాకీ క్రీడాకారుడి ప్రతిభ

ప్రజాశక్తి -నక్కపల్లి:నక్కపల్లి బలిరెడ్డి సత్యవతి హాకీ క్లబ్ క్రీడాకారుడు కొల్నాటి వెంకటేష్ బెంగుళూరు ఆర్మీ బాయ్స్ స్పోర్ట్స్ హాస్టల్‌కు ఎంపికైనట్లు హాకీ క్లబ్ వ్యవస్థాపకులు బలిరెడ్డి సూరిబాబు తెలిపారు. ఆల్ ఇండియా ఓపెన్ సెలక్షన్స్, ఎడ్యూకేషన్స్ ఆఫ్ యంగ్ ఆర్మీ బాయ్స్ స్పోర్ట్స్ ఎమ్.ఈ.జి సెంటర్ బెంగళూరులో ఫిబ్రవరి 5 నుండి 8 వరకు కేంద్రీయ విద్యాలయం క్రీడా మైదానంలో జరిగిన సెలక్షన్‌లో వెంకటేష్ ప్రతిభ కనబరిచినట్లు వెల్లడించారు. వెంకటేష్‌కు చదువుతోపాటు,హాకీ క్రీడ పై ప్రత్యేక శిక్షణ ఇస్తారని, భోజనం, వసతి సౌకర్యం కూడా కల్పిస్తారని తెలిపారు.వెంకటేష్ ఎంపిక పట్ల హాకీ క్లబ్ కార్యదర్శి కే తాతాజీ, తదితరులు సంతోషం వ్యక్తం చేశారు.

ఎంపికైన వెంకటేష్

గ్యాస్ లీకై ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని న్యాయంపూడిలో మాజీ సర్పంచ్ కె.రమణ నివాసంలో వంట గ్యాస్ లీకై ఇరువురు మహిళలు గాయపడ్డారు. సోమవారం రమణ భార్య మణి వంట చేస్తుండగా ప్రమాదవశాత్తు వంట గ్యాస్ లీకై మంటలు వ్యాపించడంతో మణి తో పాటు రమణ పిన్నమ్మ వీర్రాజు గాయపడ్డారు. స్థానికులు గమనించి హుటాహుటినా నక్కపల్లి సిహెచ్‌సికి తరలించారు.వైద్యులు ప్రథమ చికిత్సను అందించారు. కుటుంబ సభ్యులు గాయపడ్డ వారిని మెరుగైన వైద్యం కోసం విశాఖ తీసుకువెళ్లారు.

కౌంటింగ్‌కు వెళ్లిన వైసిపి అభ్యర్థి గణేష్

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:ఈ నెల 4న జరిగే సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో నర్సీపట్నం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పెట్ల ఉమాశంకర్ గణేష్ కౌంటింగ్ కేంద్రమైన అనకాపల్లికి సోమవారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలో మళ్లీ వైసీపీ జెండా ఎగరబోతుందని, భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ర్యాలీలు నిషేధం

ప్రజాశక్తి-గొలుగొండ: ఎన్నికల కౌంటింగ్ ఫలితాలు వెలువడుతున్న నేపథ్యంలో ఈనెల 4న ఊరేగింపులు, బాణాసంచా నిషేదమని గొలుగొండ ఎస్సై బీ.కృష్ణారావు అన్నారు. సోమవారం చీడిగుమ్మల గ్రామంలో మైక్ ప్రచారం నిర్వహించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ మండలం లో 144 అమల్లో ఉందని, కావున ప్రజలు గుంపులు గుంపులుగా ఉండరాదన్నారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.

రాయిపాడులో జ్వరాలు

వైద్య శిబిరం ఏర్పాటు చేయాలి : సిపిఎం

జ్వరంతో బాధపడుతున్న బాలుడు

ప్రజాశక్తి -కొత్తకోట:రావికమతం మండలం చీమలపాడు పంచాయతీ శివారు రాయిపాడు గ్రామం లో తక్షణమే వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కార్య వర్గ సభ్యులు కె.గోవిందరావు డిమాండ్ చేశారు.సోమవారం రాత్రి స్థానిక విలేకరులకు ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాయిపాడు గ్రామంలో పివిటిజి ఆదివాసి గిరిజన కుటుంబాలు నివసిస్తున్నారన్నారు. గత వారం రోజులుగా విష జ్వరాలు, మలేరియాతో బాధపడుతున్నారని పేర్కొన్నారు. గ్రామం లో ప్రస్తుతం గేమిలి శివ (10) తో పాటు గమ్మిలే గౌరీ వారం రోజులుగా అనారోగ్యానికి గురైందన్నారు. వీరితోపాటు పాంగిలక్ష్మి (20), సేదరదశి (35), సేదరి చుక్కన్న (18), శ్రీధర్ విమలమ్మ (48), గిమ్మిల రాధ(5), చిక్కుడు సుబ్బు (10.), సేదరి సన్నీ బాబు (29), సేదరి బాబురావు (18), గిన్నెల రాజులమ్మ (40) వీరితో పాటు పెదగరువు గ్రామానికి చెందిన మరి దుర్గా, మరి విష్ణు, వీరికి మలేరియా సోకిందని వీరిని కొత్తకోట, నర్సీపట్నం ప్రైవేట్ హాస్పిటల్ లో వైద్యం చేయిస్తున్నారని తెలిపారు. తక్షణమే దోమతెరలు పంపిణి చేపట్టాలని డిమాండ్ చేశారు. జ్వరాలు అదుపులోకి తీసుకు వచ్చేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు పాంగి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

గంటాను కలిసిన టిడిపి నేతలు

ప్రజాశక్తి -నక్కపల్లి:భీమిలి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావును సోమవారం విశాఖలో ఆయన నివాసంలో స్థానిక నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. టిడిపి నాయకులు మీగడ సత్తిబాబు, కర్రి వెంకట సత్యనారాయణ (కెవి), జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షులు వెలగా సుధాకర్ తదితరులు కలిసి ఉపమాక వెంకన్న చిత్రపటాన్ని అందజేశారు.



వెంకన్న చిత్రపటాన్ని అందజేస్తున్న నాయకులు

పరామర్శిస్తున్న సిపిఎం నేత

బాధితునికి సిపిఎం పరామర్శ

ప్రజాశక్తి-అరకులోయ రూరల్:మండలంలోని బొండం పంచాయతీ కరకవలస గ్రామానికీ చెందిన గుబ్బయి గుండు (51) పశువుల కాసేందుకు వెళ్లగా ఆదివారం ఉరుములు మెరుపులతో ఒక్కసారిగా పిడుగు పడటంతో తీవ్ర గాయలతో అరకు ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కిండంగి రామారావు అరకు ఏరియా ఆసుపత్రిలో పర్యటించి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిలను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్‌లను కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం కుదుటపడే వరకు ఆ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని డిమాండ్ డిమాండ్ చేశారు. ఆ కుటుంబానికి 5 కేజీల కందిపప్పు, బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

రైళ్ల రద్దు, రీషెడ్యూల్

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ : సౌత్ ఈస్టర్న్ రైల్వేలోని చక్రధర్‌పూర్ డివిజన్‌లో భద్రతా సంబంధిత అభివృద్ధి పనుల కారణంగా పలు రైళ్లను అధికారులు రద్దు చేశారు. 18107 రూర్కెలా - జగదల్‌పూర్ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్, 18108 జగదల్పూర్ - రూర్కెలా ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్, 18117 రూర్కెలా - గుణుపూర్ రాజ్యరాణి ఎక్స్‌ప్రెస్, 18118 గుణుపూర్ - రూర్కెలా రాజ్య రాణి ఎక్స్‌ప్రెస్‌లను ఈ నెల 5వ తేదీన రద్దు చేశారు.

రీషెడ్యూల్ రైలు

18311 విశాఖపట్నం-బెనారస్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 5వ తేదీన షెడ్యూల్ సమయం ఉదయం 4.20 గంటలకు బదులు 2 గంటల 45 నిమిషాలు ఆలస్యంగా 7.05 గంటలకు విశాఖపట్నం నుంచి బయలుదేరుతుందని, ప్రయాణికులు మార్పులను గమనించి తదనుగుణంగా వ్యవహరించాలని రైల్వే శాఖ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కె.సందీప్ తెలిపారు.

అభ్యర్థుల ఇళ్ల వద్ద పోలీస్ బందోబస్తు

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ : జిల్లా వ్యాప్తంగా మంగళవారం ఓట్ల లెక్కింపు నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని నగర అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ ఫకీరప్ప తెలిపారు. విశాఖ జిల్లాలో పోటీ చేసిన 42 మంది అభ్యర్థుల ఇళ్ల వద్ద ఈనెల 4న పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. వారి కార్యాలయాల వద్ద కూడా తగిన భద్రత కల్పిస్తున్నామని వివరించారు. జిల్లా వ్యాప్తంగా 79 మొబైల్ పార్టీలను, ఒక్కొక్క అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో క్విక్ రెస్పాన్స్ టీమ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 650 మంది రౌడీ షీటర్లను హౌస్ అరెస్ట్ చేశామని పేర్కొన్నారు. 91 సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ముఖ్యమైన నాయకులకు, అభ్యర్థులకు షాడో టీం ఏర్పాటు చేశామని తెలిపారు. 24 గంటల పాటు పనిచేసే కంట్రోల్ పాయింట్‌ను స్ట్రాంగ్ రూమ్ వద్ద ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

రోడ్డు వెడల్పుతో తీవ్ర నష్టం

- అధికారులకు గ్రామస్తుల వినతి

ప్రజాశక్తి -అనంతగిరి:పర్యాటక ప్రాంతమైన తాడిగుడ జలపాతానికి నిర్మించే రోడ్డు వెడల్పు కొలతలు తక్షణమే తగ్గించాలని వైఎస్ఆర్ వీధి, పెద్దూరు గ్రామాలకు చెందిన గిరిజనులు సోమవారం రెవిన్యూ మండల పరిషత్ అధికారులకు కలిసి లిఖితపూర్వకంగా విన్నవించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పి.సోమర, డి.దొనెష్, ఎం.జోకులు, రవిలు మాట్లాడుతూ, తమ రెండు గ్రామాల మధ్య నుండి తాడిగూడ జలపాతానికి రహదారి ఉందని, దీన్ని 30 అడుగుల విస్తీర్ణం రోడ్డు ఏర్పాటు చేసేందుకు ట్రైబల్ వెల్ఫేర్, రెవిన్యూ శాఖ మండల అధికారులు మూడు రోజుల క్రితం కొలతలు తీశారని తెలిపారు. రోడ్డు ఏర్పాటుతో గృహాలతో పాటు కిరాణా దుకాణాలు దెబ్బ తింటాయన్నారు.

పిడుగుపడి బాలికకు స్వల్ప గాయాలు

ప్రజాశక్తి-చింతపల్లి:మండలంలోని అంతర్ల గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి పిడుగు పాటుకు ఇంట్లో నిద్రిస్తున్న బాలిక కోరాబు హారిక కుడి చేతికి స్వల్ప గాయం అయింది. విద్యుత్ మీటర్, బోర్డు పూర్తిగా ధ్వంసం అయ్యాయని ఇంటి యజమాని కోరాబు మోహన్‌రావు తెలిపారు.

పలు చోట్ల భారీ వర్షం

- కూలిన ఇళ్లు -దెబ్బతిన్న విద్యుత్ స్థంభాలు-లోతట్టు ప్రాంతాలు జలమయం

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం తెల్లవారుజాము వరకు ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలు, పొలాల్లోకి వర్షపు నీరు వచ్చి చేరింది. ఉరుములు, మెరుపులకు జనం భయాందోళన చెందారు. అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వర్షపు గాలులకు నక్కపల్లి, గొడిచెర్లలో రెండు విద్యుత్ స్థంభాలు నేల కొరిగాయి. చినదొడ్డిగల్లు, వేంపాడు గ్రామాల్లో రెండు విద్యుత్ స్థంభాలపై చెట్లు పడిపోవడంతో దెబ్బతిన్నాయి. దీంతో, ఆయా గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

చెరువును తలపించి బలిఘట్టం రోడ్డు

నర్సీపట్నం టౌన్:భారీ వర్షం కారణంగా నర్సీపట్నం మున్సిపాలిటీ బలిఘట్టం ప్రధాన రహదారి చెరువును తలపిస్తోంది. దీంతో, నర్సీపట్నం-తుని రహదారిపై వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. రోడ్డుపై నీరు నిలిచి పోవడంతో రహదారి మార్గంలో ఆటో బోల్తా పడింది.

కోటవురట్ల:మండలంలో ఆదివారం రాత్రి సమయంలో ఉరుములు, మెరుపులతో కురిసిన భారీ వర్షానికి వరాహ, సర్పా నదులు పొంగి ప్రవహిస్తున్నాయి దీంతో పలు గ్రామాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ప్రధానంగా పందూరు గ్రామానికి వెళ్లే కాలిబాట వంతెనపై నుంచి నీరు ప్రవహించడంతో గ్రామానికి వెళ్లేందుకు పలువురు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, కోటవురట్ల నుండి రాజూపేట వెళ్లే దారి వద్ద నది దాటి వెళ్లేందుకు రైతులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అడ్డురోడ్డు వెళ్లే రహదారి ప్రధానంగా పందూరు నుంచి అడ్డ రోడ్డు వెళ్లే వరకు రోడ్డు గోతులలో నీరు నిండి అధ్వానంగా ఉండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జల్లూరు వంతెన పై గోతుల్లో నీరు చేరడంతో ప్రయాణించేందుకు అవస్థలు పడుతున్నారు వర్షాలు కురియడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

గొలుగొండ:

మండలంలోని మేజర్ పంచాయతీ ఏఎల్ పురం హైస్కూల్ సమీపాన ఇళ్లు జలమయమయ్యాయి. చిటికెల వీధి, హైస్కూల్ వీధిల్లో వర్షం నీరు ఇళ్లలోకి, పాకల్లోకి నీరింది. సంబంధిత అధికారులు స్పందించి మూసివేసిన డ్రైనేజీ తీయించాలని ప్రజలు కోరుతున్నారు.

69.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు

యలమంచిలి:ఇటీవల చిన్న చిన్న వర్షపు జల్లులు రెండు మూడు పడ్డా ఆదివారం అర్ధరాత్రి పడిన వర్షం వాతావరణాన్ని పూర్తిగా చల్లబరిచింది. తొలకరి జల్లుల తొలి పలకరింపుతోనే పుడమితల్లి ఒళ్లు పులకరించింది. సోమవారం ఉదయానికి రెవెన్యూ కార్యాలయంలో 69.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈదురు గాలులు, ఉరుముల శబ్దాలు నిద్రావస్థలోని ప్రజలకు నిద్రా భంగం కలిగించాయి. అంతలోనే విద్యుత్‌కు అంతరాయం కలిగింది. అర్ధరాత్రి నుంచీ యలమంచిలి అంధకారంలో మునిగిపోయింది. విద్యుత్ లేక చాలా మంది దోమలతో సతమతమయ్యారు. భారీ వర్షానికి పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు జలమయ్యాయి. రామనగర్ ఇళ్ల మధ్య వర్షం నీరు నిలిచిపోయింది. రాజీవ్ క్రీడా మైదానం వర్షపు నీట మునిగింది. తెల్లవారే సరికి విద్యుత్ పునరుద్ధరించడంతో పురప్రజలు కాస్త ఊపిరి పీల్చుకున్నారు. ఈ వర్షం రైతులకెంతో ఉపయోగపడుతుందని వ్యవసాధికార్లు పేర్కొన్నారు. వరి విత్తనాలు జల్లుకోవడానికి అనువైన వాతావరణం ఏర్పడిందన్నారు. అరటి, కొబ్బరి తోటలకు వర్షం బాగా ఉపయోగపడుతుందని చెప్పారు.

గొలుగొండ మండలంలో ఇళ్ల మధ్య చేరిన వర్షపు నీరు

మృతి చెందిన గేదె

పిడుగుపడి గేదె మృతి

ప్రజాశక్తి -రోలుగుంట:మండలంలోని కొవ్వూరు గ్రామంలో సోమవారం తెల్లవారుజామున ఉరుములు, మెరుపులతో కూడిన వర్షానికి పిడుగు పడి గ్రామానికి చెందిన రైతు మాసాడ శంకరరావుకు చెందిన పాడి గేదె మృతి చెందింది. గేదె మృతితో రూ.లక్షకు పైగా నష్టం వాటిల్లిందని బాధిత రైతు వాపోతున్నారు. 9 నెలల చూడి గేదె మృతి చెందటంతో బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నాడు.

బుచ్చయ్యపేట : భానుడు భగభగల మధ్య వరుణుడు రాకతో ఆదివారం రాత్రి ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. రాత్రి 11 గంటల సమయంలో ఒక్కసారిగా మేఘాలు కొమ్ముకొని ఉరుములు మెరుపులు ప్రారంభమై గ్రామాల్లో రెండు మూడు గంటల పాటు వర్షం కురిసింది. ఉరుములు మెరుపులకు పలు గ్రామాల్లో ఫ్యాన్లు, లైట్లు కాలిపోయాయి. ఉక్కపోతతో విలవిలలాడిన ప్రజానీకానికి ఈ వర్షం ఉపశమనాన్ని ఇచ్చింది. వ్యవసాయ పనులకు ప్రయోజనకరంగా ఉంటుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

భారీ వర్షానికి కూలిన ఇల్లు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పాత నగరం గొల్లవీధి మసీదు జంక్షన్ సమీపంలో డోరు నెంబరు 20-100 ఇల్లు ఒక్కసారిగా కుప్పకూలింది. గత కొంత కాలంగా ఆ ఇల్లు ఖాళీగానే ఉంది. ఇంటి యజమాని కాశీ ఇక్కడ ఉండడం లేదు. ఇంటికి హౌస్ ఫర్ టులెట్, హౌస్ ఫర్ సేల్ అని బోర్డు పెట్టారు. ఇంటిలో ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పింది. ఆ ఇంటికి ఆనుకొని ఉన్న పోర్షన్ వారు బిక్కుబిక్కుమంటూ ఉన్నారు. ఇల్లు కూలిందని సమాచారం ఇచ్చినా ఆ ఇంటి యజమాని రాలేదని పరిసర ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూలిన ఇంటికి సంబంధించిన విద్యుత్ వైర్లు నడిరోడ్డుపై వేలాడుతున్నాయి. విద్యుత్ సిబ్బందికి, పోలీసులకు, జివిఎంసి దృష్టికి తీసుకెళ్లినా ఉదయం 10 గంటల వరకు ఎవరూ రాలేదని, వేలాడుతున్న విద్యుత్ వైర్లలో విద్యుత్ సరఫరా ఇంకా ఉందని, తమకు భయంగా ఉందని స్థానికులు మీడియా వద్ద ఆవేదన వెలిబుచ్చారు.

నర్సీపట్నం మండలం బలిఘటం వద్ద వర్షపు నీటికి గోతిలో పడిన ఆటో

యలమంచిలిలో...